SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 63 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 16 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




# జోర్డాన్‌లో ప్రధాని మోడీ ఘన స్వాగతం

## భారత సంతతి ప్రజల ఆనందం

భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భార త ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీ య సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమ స్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు.

3

# పహల్గాం ఉగ్రదాడి కేసు

## జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు



పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సోమవారంనాడు జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాడి ప్రధాన సూత్రధారిగా పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తొయిబా కమాండర్ జాజిద్ జాట్ ను పేర్కొంది.

# ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

## పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి

### అశ్విని వైష్ణవ్‌తో భేటీలో ఏఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ



**న్యూఢిల్లీ:** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య

మిగతా 5 లో

# తుది పోరుకు రెడీ




- 3,752 పంచాయతీల్లో ఎన్నికలకు ఏర్పాట్లు
- ముగిసిన మూడో విడత ఎన్నికల ప్రచారం
- 17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

"రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి."

**హైదరాబాద్, డిసెంబర్15:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత ప్రచారం సోమవార సాయంత్రంతో గడువు ముగిసింది. ప్రచార దప్పులు మోగడం ఆగిపోవడంతో, ఇప్పుడు అభ్యర్థులు, కార్యకర్తలు పోలింగ్ రోజు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 17 (రేపు) ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మూడో విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనున్నది. ఈ విడతలో మొత్తం 182 మండలాల్లోని 3,752 పంచాయతీలు

మిగతా 2 లో



02

# ఐసిస్‌తో సంబంధాలు

- ఇద్దరు ఉగ్రవాదుల అరెస్ట్

ముంబైలో ఇద్దరు ఉగ్రవాదులను పంజాబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాజన్, మనీష్ బేడీ అనే ఇద్దరు టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోని ఐసిస్ ఉగ్రసంస్థ ఆదేశాల మేరకు భారత్‌లో ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు వీరిని అరెస్టు చేశారు.

# కోఠి ఉమెన్స్ కాలేజీలో లైంగిక వేధింపులు

2



# రిజర్వేషన్ల పరిమితి ఎత్తేయాలి

- ఎవరి వాట వారికి దక్కేవరకు పోరాటం
- ఢిల్లీ బీసీ ధర్నాలో అఖిలపక్ష నేతల వెల్లడి

3





# గ్రామీణ ఉపాధి చట్టం రద్దుకు యత్నం?

- దాని స్థానే కొత్త బిల్లుకు రూపకల్పన

04

# మెడికల్ కాలేజీలపై దొంగనాటకాలు

అసెంబ్లీలో చర్చకు రాకుండా సంతకాల సేకరణా

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



మిగతా 2 లో




5

# తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు

## ఏర్పాట్లను పరిశీలించిన ఛైర్మన్ నాయుడు



తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపీఐ పేమెంట్లు

5

# పొట్టి శ్రీరాములు స్మృతివనం

## 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా అమరజీవి

- ఆయన 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నామకరణం చేస్తున్నట్లు సీఎం వెల్లడి
- మూడు రాజధానుల పేరుతో గత పాలకులు కుట్ర చేశారని విమర్శ
- సంస్మరణ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వివరాలు 6వ పేజీలో



కామారెడ్డి జిల్లాలో

# దారుణం

- సర్పంచ్ తమ్ముడి దాష్టీకం
- ఓడిన అభ్యర్థి తదితరులపై ట్రాక్టర్‌తో దాడి
- దాడిలో పలువురికి తీవ్ర గాయాలు..

02



# కాంగ్రెస్ గూండాగిరి

సోమార్‌పేట్ గ్రామ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

03





# గెలిచిన సర్పంచ్ తమ్ముడి దాష్టీకం

## ఓడిన సర్పంచ అభ్యర్థి తదితరులపై ట్రాక్టర్‌తో దాడి

## దాడిలో పలువురికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

**కామారెడ్డి,డిసెంబర్ 15:** తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. అప్పుడే కక్షలు కార్పణ్యాలు బయటపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమాతో బరిలోకి దిగిన అనేక మంది ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయి. సర్పంచ్ ఎన్నికల కోసం భారీగా డబ్బులు వెచ్చించి ప్రచారాలు నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. ఇంత చేసినా కూడా కొంతమందిని మాత్రమే సర్పంచ్ పీఠం వరించింది. మరికొందరు గెలుస్తామని ధీమాగా ఉన్నవారు సైతం ఓటమి చెందారు. ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు కక్షలకు దారి తీశాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే కామారెడ్డిలో మాత్రం అంతా రివర్స్ అయ్యింది. గెలిచిన అభ్యర్థికి చెందిన బంధువులు.. ఓడిపోయిన అభ్యర్థిపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేయడం సంచలనంగా మారింది. జిల్లాలోని సోమార్‌పేటలో ఎన్నికల కక్షలు భగ్గుమన్నాయి. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి బాలరాజును గెలిచిన సర్పంచ్ తమ్ముడు ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఐదుగురుకు గాయపడ్డారు. వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గెలిచిన అభ్యర్థి పాపయ్య తమ్ముడు చిరంజీవికి, ప్రత్యర్థి బాలరాజు వర్గంతో గొడవ జరిగింది. చిన్న గొడవ కాస్తా చిలికి చిలికి గాలివానగా మారింది. ఆవేశంతో ఊగిపోయిన గెలిచిన అభ్యర్థి తమ్ముడు.. బాలరాజును ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఓడిన అభ్యర్థి బాలరాజుతో పాటు గంజి భారతి, బాలమణి, స్వరూప, పద్మ సత్యవ్వలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఐసిస్‌తో సంబంధాలు

## ఇద్దరు ఉగ్రవాదుల అరెస్ట్



**ముంబై, డిసెంబర్15 :** ముంబైలో ఇద్దరు ఉగ్రవాదులను పంజాబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాజన్, మనీష్ బేడీ అనే ఇద్దరు టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోని ఐసిస్ ఉగ్రసంస్థ ఆదేశాల మేరకు భారత్‌లో ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు వీరిని అరెస్టు చేశారు. వీరంతా ఆర్మేనియా నుంచి ఆపరేట్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గత నెలలో ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పలు చోట్ల భారీగా సోదాలు నిర్వహిస్తుంది. అధికారులు ఇదివరకే పలువురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఎర్రకోట వద్ద జరిగిన బాంబుపేలుళ్లలో 15 మంది మృతిచెందగా, అనేక మంది గాయపడ్డారు. కాగా ఈ ఘటనతో సంబంధమున్న నిందితులను దర్యాప్తు బృందాలు ఇది వరకే అరెస్టు చేశాయి. వీరిద్దరూ దుబాయ్, ఆర్మేనియా సహా విదేశాల్లో నుంచి పనిచేస్తూ పంజాబ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నట్టు పేర్కొన్నారు. కేంద్ర నిఘా సంస్థల రహస్య సమాచారంతో పంజాబ్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ లో వీరి ఇద్దరినీ అరెస్ట్ చేసినట్టు డీజీపీ వెల్లడించారు.

# స్టీల్ ఫ్యాక్టరీలో పేలుడు : ఒకరు మృతి



**మెదక్,డిసెంబర్ 15 :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్లగౌరారంలోని ఎంఎస్ స్టీల్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా.. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి వెళ్లేందుకు ప్రయత్నించిన కార్మికులు, గ్రామస్థులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. మృతుడికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# రోడ్డు దాటుతుండగా కారు ఢీ

## వైద్య విద్యార్థిని దుర్మణం



**హైదరాబాద్, డిసెంబర్ 15:** నగరంలోని హయత్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనలో ఎంబీబీఎస్ విద్యార్థిని ఐశ్వర్య మృతిచెందారు. ఆర్టీసీ కాలనీ వద్ద తన తండ్రి పాండుతో కలిసి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన ఐశ్వర్య, పాండును ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐశ్వర్య మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం పాండును వేరే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఐశ్వర్య మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

# తుది విడత పంచాయతీ పోరుకు రెడీ

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల రంగంలోకి దిగుతున్నాయి. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో 3,752 గ్రామ పంచాయతీలకు, 28,406 వార్డులకు 75,283 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ విడతలో 4,157 గ్రామాలకు, 36,434 వార్డులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 394 గ్రామాలు,7916 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 గ్రామ పంచాయతీల్లో 12,640 మంది సర్పంచ్ అభ్యర్థుల పోటీ పడుతున్నారు. కాగా, 11 గ్రామాలకు,112 వార్డులకు వివిధ కారణాల వల్ల ఎన్నికలు జరగడం లేదు.

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం సాయంత్రంతో ప్రచారం మ-ుగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే



మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే.. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

## మద్యం దుకాణాలు బంద్..

ఎన్నికల నిబంధనల ప్రకారం, సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి రేపు సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులకు బంద్ అమల్లోకి వచ్చింది. ఇక తుది విడత పోరుకు అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది సిద్దమయ్యారు. జిల్లాలోని మండల కేంద్రాల్లో ఇప్పటికే పోలింగ్ సామగ్రి చేరుకుంది. 16న ఉదయం 7 గంటల నుంచి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద నుంచి సిబ్బంది ఎన్నికల సామగ్రిని తీసుకుని పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ షురూ అవుతుంది.

# చెదిరిన సర్పంచ్ కల

## వీఆర్ఎస్ తీసుకున్న ఎస్ఐకి ఓటమి

**కోదాడ, డిసెంబర్ 15:** ఐదు నెలల సర్వీస్ మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేసి సర్పంచ్‌గా పోటీ చేసిన ఎస్ఐ ఓడిపోయారు. తన సర్పంచ్ కలను నెరవేర్చుకోలేక పోయారు. ఈ ఘటన కోదాడ మండలంలో వెలుగుచూసింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన వెంకటేశ్వర్లు ఓటమి పాలయ్యారు. రెండవ విడత ఎన్నికల్లో ఆయన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గుడిబండ గ్రామంలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి.. రేషన్ డీలర్ అయిన నాగయ్య చేతిలో 10 ఓట్ల తేడాతో వెంకటేశ్వర్లు ఓడిపోవడం గమనార్హం. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సూర్యాపేట జిల్లా కోదాడ ఎస్సై పోస్ట్ నుంచి వెంకటేశ్వర్లు వీఆర్ఎస్ తీసుకున్నారు. కోదాడ మండలం గుడిబండ



గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వర్లు కోదాడ టౌన్ లో ఎస్సైగా పని చేసేవారు. కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన ఆయన కష్టపడి పైకొచ్చారు. ఎస్సైగా పదోన్నతి పొందారు. ఐదు నెలల సర్వీస్ మిగిలి ఉండగానే ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయం తీసుకుని ఎన్నికల బరిలోకి దిగారు. తాను పుట్టి పెరిగిన గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పిన ఆయనకు గ్రామస్తులు అండగా నిలవకపోవడం గమనార్హం.

# జీహెచ్‌ఎంసీలో వార్డుల పునర్విభజన

- భారీగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేతలు
- ప్రధానంగా ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యేల అభ్యంతరం

**హైదరాబాద్, డిసెంబరు 15:** జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజనపై భారీగా అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల శివారు ప్రాంతాలను విలీనం చేయడంతో 300 వార్డులు ఏర్పాడ్డాయి. అయితే దీనిపై అభ్యంతరాల స్వీకరణ సోమవారంతో పూర్తి అయ్యింది. ఈ క్రమంలో మంగళవారం బల్దియా ప్రత్యేక కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ కౌన్సిల్‌లో కార్పొరేటర్ల అభిప్రాయాన్ని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తీసుకోనున్నారు. తద్వారా వార్డులు పనుర్విభజన ఏమైనా ఉంటే చేస్తారు. ఇప్పటి వరకు 1,328 అభ్యంతరాలు వచ్చాయి. ఆదివారం ఒక్కరోజే 227 అభ్యంతరాలు స్వీకరించారు అధికారులు. జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ ఆఫీసుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు జీహెచ్‌ఎంసీ అధికారులు. 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలోనే వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపడానికి జీహెచ్‌ఎంసీకి క్యూ కట్టారు నగర ఎమ్మెల్యేలు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు మల్కాజ్‌గిరి




ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కార్పొరేటర్లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సమావేశం అయ్యారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా చేయాలంటూ మేయర్‌కు వినతిపత్రం ఇచ్చారు కాంగ్రెస్ కార్పొరేటర్లు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటలకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలవనున్నారు. నగర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు. వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపనున్నారు. జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వార్డుల విభజనపై తమకు కన్ఫ్యూజన్ ఉందని తెలిపారు. డీ లిమిటేషన్‌పై అభ్యంతరం తెలపడానికి కమిషనర్‌ను కలిశామని వెల్లడించారు. కనీసం తమకు సమాచారం లేకుండానే, ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండానే డీ లిమిటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డీ లిమిటేషన్‌పై కార్పొరేటర్లలో ఆవేదన ఉందని చెప్పుకొచ్చారు. తమ అభ్యంతరాలు మేయర్, కమిషనర్‌కి లిఖిత పూర్వకంగా ఇచ్చామని వివరించారు. జీహెచ్‌ఎంసీ విస్తరణ జరగడం బాగుందని.. కానీ తమకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని... వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. డివిజన్ల విభజనపై ఎలాంటి సమస్యలు ఉన్నాయనే అంశాలు గుర్తించామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కొన్ని డివిజన్‌లలో ఎక్కువ ఓట్లు మరికొన్ని డివిజన్‌లలో తక్కువ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రతి విషయాన్ని మేయర్, కమిషనర్‌లకు వివరించామని అన్నారు. కౌన్సిల్‌లో అభ్యంతరాలపై వివరంగా చర్చిస్తామని తెలిపారు. వార్డులు మార్పు చేయడానికి ఏం అవకాశం ఉందో గుర్తించాలని అన్నారు. హద్దులు తెలియకుండా అధికారులు వాటిని ఖరారు చేశారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.

# కోఠి ఉమెన్స్ కాలేజీలో వేధింపులు

- వెలుగులోకి ఫోన్ కాల్ రికార్డ్!
- మెస్ఇన్‌చార్జ్‌పై షీటీమ్‌కు ఫిర్యాదు
- ఆరోపణలపై విచారణ కమిటీ
- చర్యలు తీసుకోవాలి: రాజాసింగ్

**హైదరాబాద్, డిసెంబర్15:** హైదరాబాద్‌లోని చారిత్రాత్మక కోఠి ఉమెన్స్ కాలేజీలో లైంగిక వేధింపుల ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. వర్సిటీలో పీజీ చదువుతున్న విద్యార్థినులను గర్ల్స్ హాస్టల్ మెస్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న వినోద్ లైంగికంగా వేధిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. రక్షణగా నిలవాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తుండటంపై విద్యార్థినులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లో ఉండాలంటేనే భయం వేస్తోందని, నిత్యం వినోద్ వేధింపుల వల్ల తాము తీవ్ర మానసిక ఒత్తిడికి, ఇబ్బందులకు గురవుతున్నామని యువతులు వాపోతున్నారు.

## రంగంలోకి ఎమ్మెల్యే రాజాసింగ్

ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్వయంగా రంగంలోకి దిగారు. ఆయన నేరుగా కోఠి ఉమెన్స్ కాలేజీకి వెళ్లి అక్కడ జరుగుతున్న పరిణామాలపై ఆరా తీశారు. విద్యార్థినులకు



ధైర్యం చెబుతూనే, ఆరోపణలు ఎదుర్కొంటున్న మెస్ ఇన్‌ఛార్జ్ వినోద్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కాలేజీ యాజమాన్యాన్ని మరియు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకునేంతవరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

## షీటీమ్స్‌కు ఫిర్యాదు.. అధికారుల నిర్లక్ష్యం

మరోవైపు వినోద్ ఆగడాలపై బాధితులు ధైర్యంగా ముందుకొచ్చి షీటీమ్స్‌కు ఫిర్యాదు చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కొన్ని ఆడియో మెసేజ్‌లను కూడా అధికారులకు పంపించారు. అయితే, ఈ విషయమై తాము ఇప్పటికే కాలేజీ ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై విద్యార్థినులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఫిర్యాదులను పట్టించుకోకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

## వేధింపులపై కమిటీతో విచారణ

లైంగిక వేధింపుల ఆరోపణలపై వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని స్పందించారు. మెస్ ఇంచార్జ్ వినోద్ తప్పు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులతో పాటు యూనివర్సిటీ నుంచి ప్రత్యేక కమిటీని వేసి విచారిస్తున్నామన్నారు. విద్యార్థులపై వేధింపులు జరిగాయని స్థానిక పోలీసులు ఇప్పటికే సమాచారం అందించారని.. వేధింపులపై హాస్టల్ వార్డెన్‌కు, ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు గతంలో ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని తెలిపారు. మెస్ ఇంచార్జ్ వినోద్‌పై గతంలో ఎలాంటి ఆరోపణలు లేవన్నారు. లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు ఎవరో తెలియదని చెప్పారు. ఫిర్యాదు చేసిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోని టార్గెట్ చెయ్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సమస్యలుంటే మొదటగా తమకు చెప్పాలని కోరారు. విద్యార్థులు అభద్రతా భావానికి గురి కావద్దని సూచించారు. యూనివర్సిటీ, హాస్టల్ మెస్‌లో విద్యార్థుల వసతులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. హాస్టల్‌లో తక్కువ స్థలంలో ఎక్కువ మంది విద్యార్థులు వసతి ఉంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాలు కొరత వేధిస్తోందని చెప్పారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాగిరి

- సోమార్‌పేట్ గ్రామ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు



**హైదరాబాద్, డిసెంబర్ 15:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ఆ పార్టీ నాయకుల గూండాగిరి రోజురోజుకూ శృతి మించుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన అమానుష ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు తెగబడటం పిరికిపంద చర్య అని మండిపడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే కేటీఆర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. పార్టీ వారికి అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. అనంతరం కామారెడ్డి జిల్లా ఎస్పీకి కేటీఆర్ స్వయంగా ఫోన్ చేశారు. సోమార్‌పేట్ ఘటనను వివరించి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం ఉంది కదా అని కాంగ్రెస్ నేతలు హత్యాయత్నాలకు పాల్పడుతుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని, ప్రజలు, కార్యకర్తలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

## పంచాయతీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

**హైదరాబాద్, డిసెంబరు 15:** రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా మ-రోసారి తేల్చిచెప్పారని అన్నారు. రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి విడిపించే ఈ పోరాటాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతం అన్నారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుంది' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేయాల్సిందే

- ఎవరి వాట వారికి దక్కేవరకు పోరాటాన్ని ఆపేదీలేదు
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నాన్చుడెంది
- బీసీలను అణిచివేయాలని చూస్తే దేశంలో తిరుగుబాటు తప్పదు
- బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి ప్రధాని బీసీలపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- డిల్లీ బీసీ ధర్నాలో అఖిలపక్ష నేతల వెల్లడి



**న్యూ డిల్లీ, డిసెంబర్ 15:** దేశంలో పై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసి జనాభా దమాష ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని లేనిపక్షంలో దేశంలో సామాజిక తిరుగుబాటు తప్పదని అఖిలపక్ష పార్టీల నేతలు బిసి సంఘాలు జేఏసీ నేతలు హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఇచ్చిన చలో ఢిల్లీ పిలుపుమేరకు నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా నిర్వహించారు. ఈ మహా ధర్నాకు టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు, రాపోలు ఆనంద భాస్కర్, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కుంతియా, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, మహారాష్ట్ర అధ్యక్షులు సచిన్ రాజోలుకర్ హాజరయ్యారు. బీసీ రిజర్వేషన్ల పెంపు పై కాంగ్రెస్ వెనుకడుగు వేయదనీ, స్థానిక పరిస్థితుల దృశ్య గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించామే తప్ప, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ వైదొలగలేదని, రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే తో ఇప్పటికే చర్చించామని అతి త్వరలోనే కేంద్రంపై పోరాడడానికి తమ రాజకీయ కార్యచరణ ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి అడుగడుగునా అడ్డుపడుతుందని రాజ్యాంగబద్ధ సంస్థలను తమ చేతిలో పెట్టుకుని బిసి రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిది మంది బిజెపి ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్రం దెబ్బకు దిగి వస్తుందని ఆయన అన్నారు. వి శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ నుండి కాంగ్రెస్ పార్టీ రాజకీయ గ్రామాలు ఆడుతుందని, రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టిన, చట్టం చేసిన బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడిందని, కానీ కాంగ్రెస్ చిత్తశుద్ధితో ప్రయత్నించకుండా వ్యహరిస్తుందని వారు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వచ్చి ప్రధాని కలవాలని డిమాండ్ చేసి కలవడం లేదని, కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి నేతలు పార్లమెంటులో కనీసం మాట్లాడడం లేదని, అనేక బిల్లులను కాంగ్రెస్ బిజెపి లో కలిసి పార్లమెంటులో ఆమోదించుకున్న సందర్భాలు అనేకమైనప్పటికీ బీసీ బిల్లు విషయంలో మాత్రం రొండు పార్టీలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల చిత్తశుద్ధి ఎండగట్టడానికి పార్లమెంటులో ప్రవేట్ బిల్లును ప్రవేశపెట్టామని, కాంగ్రెస్ బిజెపిలకు చిత్తశుద్ధి ఉంటే టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రైవేటు బిల్లుకు మద్దతు తెలపాలని వారు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ బిసి బిల్లు పై పార్లమెంట్లో కొట్లాడుతున్న బిజెపి స్పందించడం లేదని ఈ దారుణం అన్నారు కాగా మల్లురవి మాట్లాడుతుండగా బిసి సంఘాల నేతలు అఖిలపక్షంతో సీఎం ఢిల్లీకి ఎందుకు రావడం లేదని పార్లమెంటులో రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడడం లేద నీ ఆయన ఉపన్యాసానికి అడ్డు తగిలారు. ఈ మహా ధర్నాకు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ సమన్వయం చేయగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, పెరిక సురేష్, ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, కే వీరస్వామి, పిట్ల శ్రీధర్, కౌల జగన్నాథం, నాగ మల్లేశ్వరరావు, నందగోపాల్, జాజుల లింగం గౌడ్, వేముల రామకృష్ణ, మడత వెంకట్ గౌడ్, గూడూరు భాస్కర్, స్వర్ణ, గౌతమి, ఉదయనేత, శివమ్మ, శివకుమార్, సుమన్ , బిక్షం గౌడ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీకి ఘోర పరాభవం

**3911 స్థానాల్లో గెలిచింది 6.5 శాతం**

**కేవలం 236 స్థానాల్లోనే విజయం**

**రెండు, మూడు జిల్లాల్లోనే ప్రభావం**

**హైదరాబాద్, డిసెంబరు 15:** తెలంగాణ పంచాయతీ పోరులో కమలం వాడిపోయింది. తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపీలు ఉన్న బీజేపీ పల్లెల్లో మాత్రం పట్టుకోల్పోయింది. గ్రామ పంచాయతీలకు జరిగిన రెండు విడతల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచిన సీట్లలో కనీసం సగం కూడా సాధించలేక ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. తొలి విడతలో దారుణంగా ఓటమిపాలైన బీజేపీ కేవలం 189 పంచాయతీల్లో గెలుపొందింది. రెండో విడతలోనూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికలు జరిగిన 3,911 స్థానాల్లో కేవలం 236 స్థానాల్లో (6.5 శాతం) మాత్రమే బీజేపీ మద్దతుదారులు విజయం సాధించగలిగారు.ఆదిలాబాద్, మంచిర్యాల మినహా మిగిలిన ఏ జిల్లాలోనూ బీజేపీ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. రెండు విడతల్లో ఆ పార్టీ కేవలం 435 స్థానాలతో సరిపెట్టుకున్నది. రెండు విడతల్లో స్వతంత్ర అభ్యర్థులు 1,161 స్థానాల్లో గెలుపొందారు. అందులో సగం కూడా బిజెపి కి రాకపోవడం కమలనాథుల దయనీయస్థితికి అద్దంపడుతున్నది. కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గమైన కరీంనగర్‌తోపాటు ఎంపీ ఈటల గతంలో ప్రాతినిధ్యం వహించిన హుజూరాబాద్ లోనూ బీజేపీ మద్దతుదారులు ఓటమిపాలవడం చర్చనీయాంశమైంది. మరో ఎంపీ రఘునందన్‌రావు ప్రాతినిధ్యం



వహిస్తున్న మెదక్‌లో కనీసపోటీ ఇవ్వక పోవడంతో బీజేపీ ఉనికి ప్రశ్నార్థకమైంది. బీఆర్ఎస్ పని అయిపోయిందని, ప్రత్యామ్నాయం తామేనని ఊదరగొట్టే బీజేపీ రాష్ట్ర నేతల మాటలు కేవలం వట్టివేనని రెండు విడతల పంచాయతీ ఎన్నికల ఫలితాలతో ఖరారయిపోయింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థికి కనీసం డిపాజిట్ దక్కలేదు. మున్ముందు తెలంగాణలో ఆ పార్టీ ప్రభావం నామమాత్రమేనని పేర్కొంటున్నారు.



# బాలు అందరివాడు

**మన తెలుగవాడు కావడం గర్వకారణం**

**స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం**

**బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్, డిసెంబర్ 15:** ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

# ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

**పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం**

**కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క**




**హైదరాబాద్, డిసెంబర్15:** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు.

# ఎన్నికల అధికారిపై ఆగ్రహం

**గదిలో బంధించడంతో పోలీసుల జోక్యం**

**సూర్యాపేట, డిసెంబర్ 15:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల హడవుడి నడుస్తుంది. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం.. సీతారామపురం గ్రామంలో ఎన్నికల అధికారి నాగరాజును గ్రామస్థులు ఓ గదిలో బంధించారు. ఎన్నికల అధికారి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని.. ఉపసర్పంచ్ పదవిని ముందుగానే ప్రకటించారని గ్రామస్థులు ఆరోపిస్తునున్నారు. నాగరాజు వ్యవహారంపై గ్రాస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని గదిలో బంధించారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘటనపై అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయమై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు సంబరాలు చేసుకుంటే.. ఓడిన అభ్యర్థులు కొన్నిచోట్ల ఆందోళన చేస్తున్నారు. తమ వద్ద డబ్బు తీసుకొని వేరే వాళ్లను గెలిపించారని ఆరోపిస్తూ.. తిరిగి డబ్బు చెల్లించాల్సిందిగా ఓటర్లను ఒత్తిడి చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడుతున్నారు. వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు.



సంపాదకీయం

# బీజేపీ స్వయంకృతం!

పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ చతికిల పడింది. వచ్చిన సీట్లను చూసి మురిసిపోతై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. కనీసం మూడో స్థానంలో ఉండాల్సిన సంఖ్యలో కూడా సర్పంచ్ పదవులను గెల్చుకోఏక పోయింది. ఈ క్రమంలో ఇక కాషాయ పార్టీ బలపడడం ఇప్పట్లో అసాధ్యమన్న భావన వస్తోంది. ప్రజలు మందలించినా, ప్రజలు ఛీత్కరించుకుంటున్నా..తెలంగాణ బీజేపీలో మార్పు కానరావడం లేదు. అధికార కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పార్టీ ప్రస్థానం సాగుతోంది. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా చెప్పుకోదగ్గ రీతిలో రాష్ట్రానికి నిధులు విడుదల జరగడం లేదు. పనులు సాగడం లేదు. ఇది గత పుష్కరకాలంగా ఇలాగే సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు బీజేపీని ఎందుకు నమ్ముతారన్నది గమనించడం లేదు. పక్కన ఎపిలో బీజేపీ నేతలు కేందరం నుంచి అనేక పనులు రాబట్టుకుంటున్నారు., ప్రాజెక్టులను సాధిస్తున్నారు. కానీ తెలంగాణలో కనీసం రోడ్లకు దిక్కులేదు. కంటోన్మెంట్ భూముఅల బదలాయింపుకు ఇప్పటికీ పేచీలు తప్పడం లేదు. రాష్ట్రం ఏదైనా కోరితే కొర్రీలు తప్ప మరోటి కానరావడం లేదు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఏడుగురు ఎంపిలు ఉన్నా లాభం కనిపించడం లేదు. అందుకేనేమో బీజేపీ పని తీరుపై ఇటీవల ప్రధాని మోడీ గట్టిగానే హెచ్చరించారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు పార్టీకి ఉన్నా బలమైన పార్టీగా ఉంటూ.. రాష్ట్రానికి ఎంతో చేయవచ్చు. అలాగే ఓబీసి మోర్చా నేతగా మరో రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ కూడా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్‌ను తిట్టిపోయడం తప్ప మరో పని పెట్టుకోలేదు. దీనికితోడు అంతర్గత కుమ్ములాటలు గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తు న్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ విమర్శలకే పరిమితం అవుతున్నారు. ప్రజలను అకకున చేర్చుకునే పనులేవీ కనిపించడం లేదు. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వం లో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. ఎందుకు మార్చారో తెలియదు. కానీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడింది. అధికారంలోకి వస్తామనుకున్న బీజేపీని ప్రజలు పక్కన పెట్టారు. ఇప్పుడ సర్పంచ్ ఎన్నికల్లో కూడా గట్టిగా బుద్ధి చెప్పారు. రెండువిడతల్లో కలిపి స్వతంత్రులకు వచ్చిన స్థానాలు కూడా రాలేదు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్ కోల్పోయారు. అయినా వారిలో పరివర్తన కానరావడం లేదు. ఆత్మపరిశీలన చేసుఓవడం లేదు. దీనికితోడు బండి, ఈటెల మధ్య అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటు న్నాయి. పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణంగా పార్టీ అడుగులు ముందుకు పడడం లేదు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో ఎందుకనో ప్రజలు బీజేపీ పట్ల నమ్మకాన్ని కోల్పోయారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న వార్తలు బలంగా ప్రసారం కావడంతో బీజేపీకి ఎదురుదెబ్బలు తప్పడం లేదు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బీజేపీ స్వయంకృతాపరాధం తప్ప మరోటి కాదు.. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచు కోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీ-య జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. నివురుగప్పిన నిప్పులా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వారు ఇదే విషయమై నిలదీస్తున్నా కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఆయనను పార్టీలో కొనసాగించేందుకు ఎవ్వరు కూడా ప్రయత్నించలేదు. అందుకే బీజేపీ బలం 8 నుంచి ఏడుకు పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున లబ్ధి పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయడంలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా కూడా పనిచేయడం లేదు. ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ పార్టీలో ఛరిష్మా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కూడా బీజేపీ తన పట్టును ప్రదర్శించలేక పోయింది. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పనితీరు పేలవంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనడానికి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తిరువనంతపురంలో గెలిచిన బీజేపీ తెలంగాణలో మాత్రం చతికిల పడింది. ఇందుకు పార్టీ నేతల లోపభూషిష్ట విధానాలే కారణంగా చూడాలి.



# బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

- పార్టీ కార్యాలయంలో బాధ్యత స్వీకరణ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 15:** బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బీహార్ మంత్రి నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తర్వాత నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం లభించింది. అమిత్‌షా, నడ్డా, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా సహా వివిధ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నబిన్ మాట్లాడుతూ.. నాలాంటి చిన్న కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శమని చెప్పారు. దివంగత నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కొడుకే నితిన్ నబీన్. కాయస్త కమ్యూనిటీకి చెందిన ఆయన.. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006లో ఆయన తండ్రి నవీన్ కిశోర్ మరణంతో పాట్నా వెస్ట్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు బీజేపీ అధిష్టానం నితిన్‌ను నిలబెట్టింది. అప్పటి నుంచి గత రెండు దశాబ్దాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవల ముగిసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న నబిన్ బీహార్ ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటరీ బోర్డు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను నియమించింది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ ఆయనకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు బీజేపీ వర్గాల సమాచారం.

# పహల్గాం ఉగ్రదాడి కేసు

## జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 15:** పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సోమవారంనాడు జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాడి ప్రధాన సూత్రధారిగా పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తొయిబా కమాండర్ జాజిద్ జాట్ ను పేర్కొంది. హహల్గాం దాడి కేసులో లష్కరే తొయిబా, దాని ఫ్రంట్ ఆర్గనేజైషన్ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'తో సహా ఏడుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జిషీటు నమోదు చేసింది. హహల్గాం దాడిలో పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్ర, వాటిని బలపరచే సాక్ష్యాలను ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. నిషేధిత ఎల్ఈటీ/టీఆర్ఎఫ్ సంస్థ ఈ కుట్రకు ప్రణాళిక రచించి దాన్ని అమలు చేసినట్టు తెలిపింది. మతం పేరు అడిగిమరీ పాక్ స్పాన్సర్డ్ ఉగ్రవాదులు ఈ దారుణానికి పాల్పడ్డారని, ఒక పౌరుడు సహా 25 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్నారని పేర్కొంది. ఈ మేరకు 1,597 పేజీల ఛార్జిషీటును ప్రత్యేక కోర్టుకు ఎన్ఐఏ సమర్పించింది. ఉగ్రదాడి అనంతరం జూలైలో చేపట్టిన ఆపరేషన్ మహదేవ్‌లో భారత బలగాలు మట్టుబెట్టిన ముగ్గురు పాక్ ఉగ్రవాదుల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఈ ఉగ్రవాదులను ఫైసల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్గానిగా పేర్కొంది. ఈ ముగ్గురితో పాటు సాజిద్ జాట్, ఎల్ఈటీ/టీఆర్ఎఫ్‌పై వివిధ సెక్షన్ల కింద అభియోగాలను మోపింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే కారణంగా జూన్ 22న అరెస్టు చేసిన మరో ఇద్దరు నిందితులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌ల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఇంటరాగేషన్‌లో ఈ ఇద్దరూ దాడిలో ప్రమేయమున్న మరో ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఈ ముగ్గురూ ఎల్ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసిన పాక్ ఉగ్రవాదులని అంగీకరించారు. పాక్‌కు చెందిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టు సాజిద్ జాట్. ఇతనిపై ఎన్ఐఏ రూ.10 లక్షల రివార్డు కూడా ప్రకటించింది. అతని అసలు పేరు హబీబుల్లా మాలిక్. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని కసూర్ జిల్లావాసి. సైఫుల్లా, నోమి, నూమన్, లంగ్డా, అలీ సాజిద్, ఉస్మాన్ హబీబ్, షాని అనే పేర్లు కూడా ఇతనికి ఉన్నాయి. టీఆర్ఎఫ్ టాప్ కమాండర్‌గా జమ్మూకశ్మీర్‌లో జరిగిన పలు ప్రధాన ఉగ్రదాడుల్లో ఇతని ప్రమేయం ఉంది. 2022 అక్టోబర్‌లో యూఏపీఏ కింద అధికారికంగా వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో ఎల్ఈటీ ప్రధాన కార్యాలయం నుంచి ఇతను భారత్‌లో ఉగ్రవాదాన్ని నడిపించే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. భారత ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారంటూ సాజిత్ జాట్‌పై పలు ఛార్జిషీటు సైతం ఎన్ఐఏ నమోదు చేసింది. కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత టెర్రర్ నెట్‌వర్క్‌ను నడుపుతున్న అత్యత ప్రమాదకరమైన వ్యక్తుల్లో ఒకరిగా సాజిద్‌ను భద్రతా సంస్థలు చెబుతున్నాయి.



# గ్రామీణ ఉపాధి చట్టం రద్దుకు యత్నం?

## దాని స్థానే కొత్త బిల్లుకు రూపకల్పన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 15:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీని స్థానంలో గ్రామీణులకు ఉపాధి కోసం కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్‌సభ సభ్యులకు అందించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో తీసుకొచ్చారు. ఇప్పుడు దాన్ని రద్దు చేసి కొత్తగా.. వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ బిల్లు, 2025ను తీసుకురానున్నట్లు సమాచారం. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధిని సాధించే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సంవత్సరంలో 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధికి హామీని ఇవ్వడంతో పాటు సంపన్న, సుస్థిర గ్రామిణ భారత్‌ను సాధించడం వంటి లక్ష్యాలను కొత్త చట్టంలో ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. ఇటీవలే గ్రామిణ ఉపాధి హామీ పథకం పేరును.. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చిన సంగతి తెలిసిందే. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామిణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.

# శ్రీవారి ఆర్జిత సేవల :మార్చి నెల టికెట్ల విడుదల

**తిరుమల, డిసెంబర్ 15:** భక్తుల సౌకర్యార్థం 2026 మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటాను ఈ నెల 18న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ లక్కీడిప్ కోసం 20న ఉదయం పది గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంగప్రదక్షిణ టోకెన్లను ఇదే విధానంలో నమోదు చేసుకున్నాక ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా జారీచేస్తారు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.

# జోర్డాన్‌లో ప్రధాని మోడీ ఘన స్వాగతం

## భారత సంతతి ప్రజల ఆనందం



**అమ్మాన్, డిసెంబర్ 15:** భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్-జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం



**విజయవాడ :** రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయిందని గుర్తు చేశారు.తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో తెలుగు తమ్ముళ్లు బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగువాళ్లకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. త్యాగం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం 6.8 ఎకరాలు కేటాయించాం. 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. తెలుగు ప్రజల ఆస్తి అని చంద్రబాబు అన్నారు.ఇదిలావుంటే అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని సీఎం తెలిపారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

## కన్హా శాంతివనం సందర్శించిన చంద్రబాబు

**రంగారెడ్డి :** ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతివనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమిని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

## తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

### టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు ఆదేశం

**తిరుమల :** దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు. కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం, బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ ఉన్న పుస్తకాలను పాఠకుల అభిరుచి మేరకు పునర్ ముద్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన జేఈవోకు సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ/ఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ/సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు

**తిరుమల :** తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం అని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం అన్నారు. ఇటీవల రూ.9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం అని బీఆర్ నాయుడు తెలిపారు.ఇదిలావుంటే బోర్డు సభ్యులు శాంతారం, నరేష్ కుమార్‌లతో కలిసి తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-2 ను పరిశీలించారు. ఈ సందర్భంగా లాకర్ల జారీ కేంద్రం, కళ్యాణకట్ట, అన్నప్రసాద విభాగాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. గత వైకుంఠ ఏకాదశి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, అయితే సాధారణ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై కమిషన్ల కక్కుర్తి

**గుంటూరు :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ ప్రజా ఉద్యమం తీరును అందరూ చూస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. గత 18 నెలల కాలంగా వైసీపీ అనేక ప్రజా ఉద్యమాలు చేస్తుందని తెలిపారు.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు, రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందన్నారు.. తాజాగా వైసీపీ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో అంబటి మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కమిషన్ల కోసం పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ తెచ్చి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారు.. రాష్ట్రంలో కోటి సంతకాలను సేకరించాలని ప్రతీ ఒక్కరి దగ్గరకు వెళ్ళిందని విమర్శించారు.. నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు.. అక్కడ నుంచి కేంద్ర కార్యాలయం వరకు ప్రజల సంతకాలు వచ్చాయన్నారు.. ప్రతి జిల్లాలో వైసీపీ నిరసనలకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చార న్నారు.. రాష్ట్రంలో అన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీ ఉండకూడదని

**పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ అమలు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అంబటి**




భర్తీ చేశారని తెలిపారు.. ఇవా ళ జీరో వెకెన్సీ సిస్టమ్ లేదు.. మందులు లేవు.. ప్రజా రోగ్యం, విద్య కోసం 17 మెడికల్ కాలేజీలు తెస్తే వాటిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.. ఈనెల 18న గవర్నర్ దగ్గరకు వెళ్ళి ఈ సంతకాల రూపంలో ఉన్న ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తామని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు..రానున్న రోజుల్లో 70 వేల సీట్లు అందుబాటులోకి రావాలని చెప్పారు.. పీపీపీ విధానంలో పన్ను రాయితీ ఇవ్వనున్నారు కానీ ఏకంగా వాళ్లకు కట్టబెట్టమనలేదు.. ఇవాళ వైసీపీ కోటి సంతకాలు అని మొదలు పెడితే దాటిపోయాయి.. రాష్ట్ర ముఖ్యమంత్రి కమిషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం మానుకోవాలి.. 18 నెలల్లో ప్రజా వ్యతిరేకత పెరిగిందని వారు గమనించకపోతే వారి కర్మ.. ఇప్పటికైనా చంద్రబాబు పీపీపీ పై పునరాలోచిం చుకోవాలి.. గవర్నర్ రాష్ట్రానికి సుప్రీం కాబట్టి ఆయనకు ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తున్నాం..అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

మొదటి పేజీ తరువాయి

గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ।తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## స్టార్స్ ప్రాజెక్ట్ కింద రూ. 4,400 కోట్ల ఆర్థిక సాయం

### రూ.1,270 కోట్ల అదనపు నిధుల మంజూరు చేయండి

### కేంద్రమంత్రి ప్రధాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ



**న్యూఢిల్లీ :** సమగ్ర శిక్ష సంస్కరణల్లో భాగంగా స్టార్స్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి రూ. 4,400 కోట్ల ఆర్థిక సాయం అందించి మద్దతుగా నిలవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రూ. 1,270 కోట్ల అదనపు నిధుల మంజూరుకు ఆమోదం తెలిపాలని, పీఎం పోషణ్ పథకం కింద పైలట్ ప్రాతిపదికన రాష్ట్రంలో 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతించాలని నారా లోకేష్ కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో నారా లోకేష్ న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కనీస సామర్థ్యాలైన పఠన, గణన నైపుణ్యాలు సాధించేందుకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు క్లిక్కర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్ రెస్పాన్స్ సిస్టమ్ ను ప్రవేశపెట్టామని కేంద్రమంత్రితో లోకేష్ వెల్లడించారు. చిన్న వయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేసేందుకు రాజ్యాంగ దినోత్సవం నాడు 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహించామని చెప్పారు. బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చామని.. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు స్వయంగా నిర్వహించే సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ను కడపలో ప్రారంభించామని మంత్రి వివరించారు. విద్యా ప్రమాణాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 11 జవహర్ నవోదయ విద్యాలయాల(ఏఔ÷ఎ) మంజూరుతో పాటు, రాష్ట్రానికి ఇటీవల కాలంలో కేంద్రం కేటాయించిన 12 కేంద్రీయ విద్యాలయాల(ఐ÷ఎ) ఏర్పాటు, కార్యాచరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గుంటూరు జిల్లా చినకాకానిలో అభివృద్ధి చేసిన మోడల్ ఆటిజం సపోర్ట్ సెంటర్ ను ప్రారంభించాలని కేంద్ర ధర్మేంద్ర ప్రధాన్ ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు ప్రభుత్వం శుభవార్త

### లక్ష వరకు రుణం మంజూరు చేయడానికి నిర్ణయం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకుశుభవార్త చెప్పింది. సాగు పెట్టుబడి కోసం రూ. లక్ష వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పీఏసీఎస్‌ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. కౌలు రైతులను మరింత ప్రోత్సహించే ప్రణాళికలో భాగంగా అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంది. రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రుణ ప్రయోజనం పొందేందుకు లబ్ధిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. కొందరు కౌలు రైతులు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. ఈ రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలి. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు మాత్రం ఈ రుణాలకు అర్హులు కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి లోన్ మంజూరు చేయడంలో అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఏరోజైతే లోన్ తీసుకుంటున్నారో అప్పటి నుంచి ఏడాదిలోపు అసలుతోపాటు వడ్డీని తిరిగి చెల్లించాల్సి

## మెడికల్ కాలేజీలపై దొంగనాటకాలు

**అనకాపల్లి :** పేద వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మించాలని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీన్ని అడ్డుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. అనకాపల్లిలోని తెదేపా పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల అంశంపై జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించేందుకు రమ్మంటే రాని ఆయన.. ఇప్పుడు కోటి సంతకాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేపట్టారని.. అక్కడ మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించిన జగన్.. ప్రతిపక్షంలోనూ అదే విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఆ ఆటలు సాగవన్నారు.

## పంచాయతీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయండి

● డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**తాండూరు మండలం, డిసెంబర్,15(సమయం న్యూస్) :** కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని అందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలోని గౌతపూర్ గ్రామంలో పర్యటించిన సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన జన్మి సృజనా మహేష్ తదితరులను ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో సర్పంచ్ గా ఎన్నికైన సృజనకు మంచి భవిత ఉంటుందని అందుకు ప్రజా సమస్యలపై దృష్టి సారించి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. పంచాయతీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. రామచంద్రారెడ్డి, మల్లారెడ్డి, పాల రాములు, ప్రవీణ్ ,శ్రీను, శ్రీశైలం, మహేందర్రెడ్డి ,నాగప్ప, నారాయణరెడ్డి కొంపల్లి మల్లేష్ వెంకటేష్ తదితరులు ఆయనతో ఉన్నారు. వీరారెడ్డి పల్లి సర్పంచ్ భర్త పురుషోత్తం రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి పురుషోత్తం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు సీనియర్ నాయకులు గడ్డిల రవిందర్, బిర్కిట్ రఘు, భగవాన్,సిద్దు, శేఖర్ తదితరులు ఆయనతో ఉన్నారు.

## గెలుపు దక్కినా... పగ్గాలు మాత్రం ఆఖరికి




**రాయపోల్,డిసెంబర్ 14 :** రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు రెండు విడతలుగా ముగిశాయి. మూడో విడత పంచాయితీ ఎన్నికలు ఈ నెల 17న జరగనున్నాయి.ఇప్పటికే రెండు విడతల్లో సర్పంచులు గెలుపొందినప్పటికీ, పాలక వర్గాలుగా పూర్తి స్థాయిలో బాధ్యతలు చేపట్టేందుకు మాత్రం ఇంకా నిరీక్షణ తప్పడం లేదు.మూడో విడత ఎన్నికల ప్రక్రియ పూర్తైన అనంతరమే రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీల పాలక వర్గాలకు అధికారికంగా పగ్గాలు అప్పగించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 20న సర్పంచులు బాధ్యతలు తీసుకొనే అవకాశం ఉంది.రాయపోల్,దౌల్తాబాద్ మండలాల పరిధిలోని 44 గ్రామ పంచాయితీల 44 మంది సర్పంచులకు,380 వార్డు సభ్యులకు,అందులోనుండి 44 మంది ఉపసర్పంచ్ లు అదే రోజు నుంచి అధికారిక గుర్తింపు లభించనుంది. అప్పటివరకు ప్రమాణ స్వీకారాలు, అధికారిక కార్యక్రమాలకు బ్రేక్ పడనుంది.మూడో విడత ఎన్నికలు ముగిసిన తర్వాతే గ్రామస్థాయిలో పాలన పూర్తి స్థాయిలో ప్రారంభమవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## అమెరికా నుండి వచ్చి ఓటు వేసిన మామ.. ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన కోడలు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన ముత్యాల శ్రీవేదముత్యాల శ్రీవేద ఎన్నికల్లో నిల్చుందని అమెరికా నుండి 4 రోజుల ముందు స్వగ్రామానికి వచ్చి ఓటు వేసిన ఆమె మామ ముత్యాల ఇంద్రకరణ్ రెడ్డిఎన్నికల్లో 426 ఓట్లకు గాను 378 పోలవ్వగా.. శ్రీవేదకు వచ్చిన ఓట్లు 189, హర్షస్వాతికి వచ్చిన ఓట్లు 188, చెల్లని ఒక్క ఓటు

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూర్ మండలం, డిసెంబర్,15,(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంలో మాజీ ఎంపీపీ రాజప్ప గౌడ్ గౌతపూర్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజలో శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం ఉండాలని ఆయన చెప్పారు.

# వైద్యులకు నైపుణ్యం..అవగాహన..శిక్షణ ఎంతో అవసరం

● డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**చేవెళ్ల మండలం,డిసెంబర్,15(సమయం న్యూస్) :** ప్రాణాపాయ స్థితిలో శ్వాస పెంచి ప్రాణాలను కాపాడే అవగాహన,నైపుణ్యం,పరిరాల వినియోగం మీద వైద్యులకు శిక్షణ ఎంతో అవసరమని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.చేవెళ్ల లోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ % వైద్య కళాశాలలో వైద్య కళాశాల మరియు ఇండియన్ నేషనల్ క్రిటికల్ కేర్ సొసైటీ(ఐఎస్ సీసీఎం) ఆధ్వర్యంలో పీజీ విద్యార్థులకు "శ్వాస్" అవగాహన, శిక్షణ కార్యక్రమాలు అయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, విధ్వంసం, రోడ్డు ప్రమాదాలు లాంటి పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలను కాపాడే సమయంలో, పరిస్థితిలో శ్వాస పెంచుతూ ఎయిర్ వే నిర్వాహణ, తీసుకోవలసిన జాగ్రత్తల మీద ప్రతి వైద్యుడికి అవగాహన ఎంతో అవసరమని చెప్పారు. ముఖ్యంగా వెంటిలేషన్ ఏర్పాటు ప్రక్రియ మీద సమయస్ఫూర్తిని ప్రదర్శించి పరికరాలను సరైన విధంగా ఉపయోగించే నైపుణ్యం ప్రతి వైద్యులు నిరంతరం శిక్షకులుగా అవగాహన పెంచుకోవాలన్నారు.అనస్తీసియా, ఈఎన్టీ, చెస్ట్ ఫిజీషియన్, బ్యాగ్ మాస్క్ వెంటిలేషన్, పిల్లల వైద్యులు, ఇండో టేకియల్ ఇన్టిట్యూబేషన్, ట్రీకి యాస్టమ్ ఇలా అన్ని రకాల పరికరాలను వాడే అంశాలు తెలిసి ఉండాలి అన్నారు. ప్రాణాలను కాపాడటం డాక్టర్ ప్రథమ కర్తవ్యం గా ఉండాలని ఇది మానవాళికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం, మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో దీనికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.ఇండియన్ నేషనల్ క్రిటికల్ కేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గణేశ్యాంలు మాట్లాడుతూ శ్వాస కార్యక్రమం ద్వారా వైద్యులకు ప్రాణాలను కాపాడే అత్యవసర పరిస్థితులకు అవసరమైన




బోధన, శిక్షణ, సిమిలేషన్ బేస్డ్ ఆధారిత అనుకరణ విషయాలు తెలిసి వస్తాయని వివరించారు.కార్యక్రమం లో డైరెక్టర్లు చందన రెడ్డి(స్టార్ ఆస్పత్రి), శివకుమార్ రెడ్డి(ఏఐజీ ఆస్పత్రి), బాల సుబ్రమణ్యం, డాక్టర్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ జోయా రాణి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి , సీతారాం రెడ్డి, మాణిక్య రెడ్డి, అనీల్, వివిధ కళాశాలల వైద్యులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్స్‌లలో అన్ని వసతులు కల్పించాలి.

● జిల్లా కలెక్టర్ కే హైమావతి.



**సిద్దిపేట డిసెంబర్15 (సమయం న్యూస్) :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో గ్రామపంచాయతీ ఎలక్షన్ సంబంధించి మూడవ విడత 9 మండలాలకు సంబంధించి ఆర్డీఓ, ఎంపిడిఓ, ఎంపీఓ, తహసీల్దార్లు ఇతర అధికారులు తో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే. హైమావతి జూమ్ సమావేశం నిర్వహించి అధికారులకు ఎలక్షన్ ప్రక్రియ గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ....జిల్లాలో మూడవ విడత 9 మండలాల్లో 163 గ్రామపంచాయతీలకు 1432 వార్డులకు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ఏకగ్రీవం అయిన గ్రామాలు, మరియు వార్డుల మినహాయిస్తూ మిగిలిన పోలింగ్ స్టేషన్ లలో ఏర్పాట్లు చెయ్యాలని అధికారులను తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ లో అన్ని సదుపాయాలు కల్పించాలని సిబ్బంది స్టేజి- 2 ఆర్వో లు మరియు వారి పిఓ, ఓపిఓ లకు టేబుల్స్, కుర్చీలు, మైక్ సిస్టమ్ పోలింగ్ మెటీరియల్ ప్రతిదీ బెటర్ అరేంజ్మెంట్ లు చెయ్యాలని అర్ ఓ, పిఓ, ఓపిఓ, పోలీస్, పంచాయతీ మరియు రెవెన్యూ ఇతరత్ర మొత్తం సిబ్బందికి ఒక ప్రణాళిక ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డ్రింకింగ్ వాటర్ అందివ్వడం లో ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని లంచ్ అరేంజ్మెంట్ సిబ్బంది అందరికీ సరిపోయే విధంగా కౌంటర్ ల ఏర్పాటు చేసుకుని ఏ ఒక్కరికి అసౌకర్యం కలిగించకుండా అరేంజ్మెంట్ లు చెయ్యాలని ఎంపీడీవోలను ఆదేశించారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ రోజు సిబ్బంది కి మాస్టర్ ట్రైనర్ చే సందేహాలకు పరిష్కారం చూపించాలని తెలిపారు.సరిపడిన బస్సులు, పోలింగ్ సిబ్బంది, మెటీరియల్ పంపిణీ చేసుకుని ఆయా జోనల్ ఆఫీసర్ లు కేటాయించిన రూట్లో లంచ్ తర్వాత పోలింగ్ స్టేషన్ లకు వెళ్లేందుకు సిద్ధం కావాలని తెలిపారు. జోనల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్ లు మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ సిబ్బంది కాంటాక్ట్ లో ఉండాలని ఆదేశించారు.సాయంత్రం వెళ్లగానే పోలింగ్ స్టేషన్ లలో సిబ్బంది ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్, అన్ని సెట్ చేసుకోవాలి. పంచాయతీ సెక్రటరీ పోలింగ్ సిబ్బంది టిఫిన్, లంచ్, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. 17 వ తేదీన ఉదయం మాక్ పోల్ మొదలు కోని ఉదయం 7 గంటలకు ఓటింగ్ మొదలవ్వాలి మధ్యాహ్నం 1 వరకు ఓటర్లు ప్రశాంత వాతావరణం ఓటు హక్కు వినియోగిం చుకోవాలని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతాన్ని అందివ్వాలని, మధ్యాహ్నం 1 వరకు ఓటర్లు లైన్ లో ఉంటే వారికి టోకెన్ అందించి వారికి మాత్రమే ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అనుమతించాలని తెలిపారు. 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని పోలింగ్ స్టేషన్, కౌంటింగ్ కేంద్రంలలో ఎవ్వరికీ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఈ రోజు బిఎల్ఓ లు 100 శాతం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు .క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో సదుపాయాలను అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, ట్రైనీ డిపిఓ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ హైస్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం

● విద్యార్థులకు ప్రగతి పత్రాలు, ప్రశంస పత్రాలు అందజేసిన స్కూల్ ఫౌండర్..

● డి లక్ష్మీ వెంకటయ్య,స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డివి నరేష్ రాజ్



**కొడంగల్ మున్సిపల్, డిసెంబర్,15,(సమయం న్యూస్) :** నవీన ఆదర్శ హైస్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు ..సమావేశంలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు , ప్రశంసా పత్రాలు ,అందజేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందించారు.ఇట్టి సమావేశంలో స్కూల్ ఫౌండర్ డి లక్ష్మీ వెంకటయ్య , స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, మల్లీశ్వరి, అరుణ, సరోజ , సంగీత ,కేశవులు, నాజ్నీన్ , మల్లికార్జున్ ,ప్రభాకర్, మెహరాజ్, సునీత ,నాగేంద్రమ్మ, శకుంతల, వేదవతి, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రతి విద్యార్థి గురించి చర్చించి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు ఇంటి దగ్గర బాధ్యత తీసుకొని వారి పరిరక్షణలో ఫోన్లకు దూరం ఉంచి చదువుపై ఆసక్తి చూపే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు.అప్పుడే విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు తీసుకొని వస్తారని తెలియజేశారు.

## పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు

**హన్మకొండ డిసెంబర్15( సమయం న్యూస్).:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 17వ తారీకును వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం( 144 సెక్షన్) ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు అనగా 16తారీఖు ఉదయం 6 గంటల నుండి 17తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.

## ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దు

: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



**నారాయణపేట,డిసెంబర్,15,(సమయం న్యూస్) :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మక్తల్, మాగనూరు, ఉట్కూర్, కృష్ణ, నర్వ మండలాలలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఓటింగ్ కి వచ్చే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన చోట అదనపు బలగాలను కూడా మోహరిస్తున్నట్లు వెల్లడించారు.పోలింగ్‌కు వచ్చే ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్లు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ స్పష్టంగా సూచించారు. మొదటి విడత, రెండో విడత పోలింగ్‌ల సమయంలో ఓటర్లు సెల్ ఫోన్లు తీసుకురావడం వల్ల వాటిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించకపోవడంతో, అత్యవసరంగా బయట ఉన్న వ్యక్తులకు సెల్ ఫోన్లు అప్పగించడం జరిగిందన్నారు. అయితే, ఓటు వేసి వచ్చేవరకు సెల్ ఫోన్ ఇచ్చిన వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో పలు చోట్ల మిస్సింగ్ కేసులు నమోదు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు, మూడో విడత పోలింగ్‌కు వచ్చే ఓటర్లు పోలింగ్ కేంద్రాల పరిధిలోకి సెల్ ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిళ్లు తదితర నిషేధిత వస్తువులు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ మరోసారి సూచించారు.అలాగే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ, శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా, ఇన్సిడెంట్ ఫ్రీగా పోలింగ్ పూర్తి చేయడమే జిల్లా పోలీసుల లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

# ఈ నెల 17 న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలి

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఈ నెల 16 న పోలింగ్ సామాగ్రి పంపిణీ కి ఏర్పాట్లు చేయాలి
- ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ బృందాలు పి.ఓ.,ఓ పి.ఓ లు,జోనల్ అధికారులు విధులకు రిపోర్ట్ చేయాలి
- ఈ నెల 17 న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలపై ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్ లు, ఎం.ఈ.ఓ లు,జోనల్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం
- జిల్లా కలెక్టర్ విజయేంది ర బోయి.




**మహబూబ్ నగర్15( సమయం న్యూస్).:** జిల్లాలో మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన విధంగా ఈ నెల 17 వ తేదీన జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, అడ్డాకల్, మూసాపేట్ మండలాల జోనల్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, తహశీల్దార్ లు, మండల విద్యాధికారులతోపంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ నిర్వహించి మూడో విడత ఎన్నికల నిర్వహణ పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ విడత ఎన్నికల పోలింగ్ ఈ నెల 17 కు ముందు రోజు నేడు ( డిసెంబర్ 16)న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీకి క్రమ పద్ధతి లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జోన్ వారిగా, రూట్ వారిగా గ్రామ పంచాయతీలకు పోలింగ్ సామాగ్రి పంపిణీకి సీటింగ్ ఏర్పాట్లు, కౌంటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను పి.ఓ., ఓ.పి.ఓ లను వార్డ్ లకు, పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ బృందాల జాబితా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని అన్నారు.

జోనల్ అధికారులు,పి.ఓ.,ఓ.పి.ఓ.లు ఉదయం 9 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారుప్రత్యేకంగా హాజరు కౌంటర్ ను ఏర్పాటు చేసి వచ్చిన పోలింగ్ సిబ్బంది యొక్క హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు. మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరు కాని జోనల్ అధికారులు పి.ఓ.,ఓ.పి ఓ లు జాబితా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు సరిగ్గా చేసుకోవాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణీ జరగాలని, .పి.ఓ లకు బ్యాలెట్ పేపర్ల తో పాటు ఫాం 9,పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీ చేయాలని అన్నారు.

ఫాం 9 ప్రకారం సర్పంచ్, వార్డ్ ల వారీగా గుర్తులు,నోటా బ్యాలెట్ పేపర్లు చెక్ చేసుకోవాలని అన్నారు.

బ్యాలెట్ పేపర్ లు చేసుకుని సరిగ్గా ఉన్నాయని పి. ఓ ల వద్ద నుండి అక్నాలెడ్జిమెంట్ తీసుకోవాలని అన్నారు

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో వెంటనే పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని,పోలింగ్ సామాగ్రి జనరల్,స్పె షల్, బ్యాలెట్ బాక్స్ లు ఆలస్యం చేయకుండా ఒకే సారి పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సిబ్బందికి సరి పోయే విధంగా బోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ తరవాత మధ్యాహ్నం 1 గంటకు బస్సుల్లో జోన్ రూట్ వారిగా ఏర్పాటు చేసిన బస్ లలో వెళ్లాలని సూచించారు. బస్ లు,ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు. తహసిల్దార్ లు 100% ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసుకొని ఏ ఎ.స్.డి(అబ్సెంట్, షిఫ్ట్, డెత్) లిస్ట్ జీ.పి వారిగా, వార్డు వారిగా పూర్తి చేసి పి.ఓ లకు అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమం కు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.. పోలింగ్ సిబ్బంది బస కు తగిన విధంగా పోలింగ్ కేంద్రాల్లో పారిశుధ్యం,టాయిలెట్ లు శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శి లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారుకౌంటింగ్ కు అనువైన విశాలమైన గదిని ఏర్పాట్లు చేయాలని, స్పేస్ మనుదరించి కౌంటింగ్ కు అవసరమైన టేబుల్స్ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కౌంటింగ్ గదిలో వెలుతురు ఉండాలని,టేబుల్స్ మధ్య కూడా గ్యాప్ ఉండాలని అన్నారుకౌంటింగ్ ప్రక్రియ ను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ననుసరించి వీడియో గ్రఫీ రికార్డ్ చేయాలని అన్నారుపోలింగ్ అయిపో గానే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని, వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియమించుకోవా లన్నారు. పోల్ అయిన ఓటింగ్ శాతం కచ్చితంగా ప్రతి రెండు గంటలకు (9, 11, 1.00) ఎన్నికల అధికారులకు అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అవగానే ఎన్నికల ఫలితాలను ఆర్.ఓ, తహసిల్దార్లు, జిల్లా అధికారులకు పంపాలని, అబ్జర్వర్ అనుమతి తో ఫలితాలు ప్రకటించాలని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు. ఒక్కొక్క మండలం కు ఒక జిల్లా అధికారిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో ఏర్పాట్లు పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారుఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి. ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్,ట్రైనీ డి.పి.ఓ, నిఖిల,నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల రాండమైజేషన్ పూర్తి.

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో పకడ్బందీగా సాగిన రాండమైజేషన్ ప్రక్రియ.



**నిర్మల్ డిసెంబర్15( సమయం న్యూస్).:** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

రాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది ఆర్వో, ఓఆర్వోలను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి రెండు దశలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేశామని, మూడవ దశ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. మూడవ దశ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపల్ కమిషనర్ గా ట్రైనీ కలెక్టర్ కె.ప్రణయ్ కుమార్




**నారాయణపేట, డిసెం బర్,15 (సమయం న్యూస్):** నారా యణపేట జిల్లా మఖ్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్గా ట్రైనీ కలెక్టర్ కె. ప్రణయ్ కుమార్ (తేది: 15.12.2025 నుండి తేది:05.01.2026 వరకు) మూడు వారాల కాలపరిమితికి గాను సోమవారం అధికారికంగా విధులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మఖ్తల్ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. మూడు వారాల వ్యవధిలో పట్టణ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## అవజాతయులచే హై స్కూల్ లో సామాగ్రి ధ్వంసం.

- జిల్లా కలెక్టర్ పరిశీలన.



**కొమురవెల్లి డిసెంబర్15( సమయం న్యూస్) :**కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిన్న పాఠశాలకు సెలవు రోజు కావడం తో ఆకతాయిలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించి పాఠశాల యొక్క మరుగుదొడ్ల డోర్లు, ఎలెక్ట్రికిసిటీ మీటర్ మరియు వైర్, తాగునీటి టాప్ లు ఇతరత్ర సామాగ్రిని ధ్వంసం జరిగినందున ఈ రోజు జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేయడం ఎవరనే విషయాలను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో కలిసి ఆరా తీశారు. తక్షణమే డ్యామేజ్ అయినవి అన్ని రిపేర్ చేయిస్తామని తెలిపారు. ధ్వంసం చేసిన వారిపై పోలీస్ కేసు నమోదు చేసి ఇలాంటి దుశ్చర్య కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. మీకు ఎలాంటి ఆధారాలు దొరికినా పోలీస్ అధికారులకు తెలపాలని పాఠశాల మరియు అధికారులకు తెలిపారు. చుట్టు సిసి కెమెరా లు పెట్టించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పాఠశాలకు సంబంధించిన ఎలెక్ట్రికిసిటీ కనెక్షన్, పర్నిచర్ ఇతరత్ర ఏ వస్తువు కూడా బయట ఉంచకుండా లోపల భద్రపరిచి తాళం వేసేలా ఉండాలని ప్రిన్సిపల్ కి సూచించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసులతో శిక్షిస్తామని తెలిపారు.

## మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లూ.

**మహబూబాబాద్ డిసెంబర్15( సమయం న్యూస్).:** జరిగే (6) మండలాలు డోర్నకల్, గంగారం, కొత్తగూడ, కురవి, మరిపెడ, సీరోల్,మొత్తం సర్పంచ్ స్థానాలు (169),ఏకగ్రీవం అయినా స్థానాలు(19)ఎన్నికలు జరిగే గ్రామపంచాయితీ సర్పంచి స్థానాలు (150), పోటీపడే అభ్యర్థుల సంఖ్య (495),మొత్తం వార్డు మెంబర్ స్థానాలు (1412)ఏకగ్రీవం అయిన వార్డు మెంబర్ స్థానాలు (272)లినో వాలిడ్ నామినేషన్లు(2)

ఎన్నికలు జరిగే వార్డు స్థానాలు (1138), పోటీపడే అభ్యర్థుల సంఖ్య (2857)

మొత్తం ఓటర్లు-1,60,587,మొత్తం పోలింగ్ కేంద్రాలు-(1138),

ఎన్నికల సిబ్బంది

జోనల్ అధికారులు (13)

రూట్ అధికారులు (61)

ఏ.ఆర్.ఓ-1-(01,)

ఆర్.ఓ--(202,) పి.ఓ లు-(1732, ) ఓ.పి.ఓ లు-(1894), వెబ్కాస్టింగ్ -(38),లిమైక్రో అబ్జర్వర్లు(08)

## కేంద్ర సమాచార కమిషనర్ గా సుధారాణి రేలంగి నియామకం



కేంద్ర సమాచార కమిషనర్ గా ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుధారాణి రేలంగి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె పెట్రోలియం, సహజవాయువుల రెగ్యులేటరీ బోర్డు సభ్యురాలిగా ఉన్న ఆమెను సమాచార కమిషనర్ గా నియమిస్తూ ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని నియామక కమిటీ సిఫార్సు చేసింది

## రుద్ర గాని మాధవరావు ఆధ్వర్యంలో ఉజ్వల కింద గ్యాస్ సిలిండర్ , స్టవ్ ల పంపిణీ



**ఖమ్మం డిసెంబర్ 15 : ( సమయం న్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ టూ టౌన్ ప్రధాన కార్యదర్శి రుద్ర గాని మాధవరావు ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 57వ డివిజన్ లో అర్హులైన 20 మంది పేద మహిళలకు గ్యాస్ సిలిండర్ , గ్యాస్ స్టవ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పద్మావతి , సాయి ,అఖిల్, కృష్ణవేణి, సతీష్ ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోమటిబండ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రోడ్డు ప్రమాదంలో మృతి

- పరామర్శించిన వంటేరు ప్రతాపరెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 15 :** తెలంగాణ ఉద్యమకారుడు కోమటిబండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మృతుడు భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు భాస్కర్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ ఉద్యమంలో భాస్కర్ బిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు ఒక మంచి నాయకున్ని బిఆర్ఎస్ పార్టీ కోమటిబండ గ్రామంలో కోల్పోయింది అన్నారు, భగవంతుడు భాస్కర్ పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని కోరుకున్నారు భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు

వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, గజ్వేల్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులున్నారు

## పిడిచేడ్ గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డికి ఘన సన్మానం



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 15 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామ సర్పంచ్ గా ఇటీవల బారీ మెజార్టీ తో గెలుపొందిన అశోక్ రెడ్డిని ఆదివారం ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి,పి సీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది అశోక్ రెడ్డి పిడిచేడ్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం సంతోషంగా ఉందని,గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి



**కరీంనగర్15( సమయం న్యూస్) :** జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలి

● కలెక్టర్ రాహుల్ రాజ్



**శివంపేట డిసెంబర్15( సమయం న్యూస్) :** సోమవారంశివంపేట్ మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు.గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదు-పాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, , చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఉద్యోగుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల డిసెంబర్ 15( సమయం న్యూస్) :** జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తపాలా శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆర్. రామారావు, సబ్ పోస్ట్ మాస్టర్ వి. రవి, టి. ప్రణబ్ లతో కలిసి తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సమీకుత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యాలయం ద్వారా పొదుపు ఖాతాలు, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్, పార్సిల్ సేవ, జీవిత భీమా, ఆర్.డి., సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్, నిసాన్ వికాస్ పాత్ర, ఇతర అన్ని తపాలా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, డిసెంబర్15 : ( సమయం న్యూస్ ) :** జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఉన్న 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులకు మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు గతంలో నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించామని అన్నారు.మూడవ విడతలో ఒక జిపి, 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 168 గ్రామ పంచాయతీ లకు మొత్తం 485 మంది, 1372 వార్డులకు మొత్తం 3369 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. 2091 బ్యాలెట్ బాక్సులు, 2092 పోలింగ్ అధికారులు, 2637 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు.మూడవ విడతలో 31 లొకేషన్స్ లోని 318 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 44 వేల 283 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారని, ఇందులో లక్షా 18 వేల 900 మంది పురుష, లక్షా 25 వేల 380 మంది మహిళా, 3 గురు ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



**రాయపోల్,డిసెంబర్ 15 :** గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. మొదటి విడతలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన పంజ స్వామి, తన పాలకవర్గంతో సోమవారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును, మాజీ ఎమ్మెల్సీ పారు క్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన పంచ స్వామిని పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా పాలనాధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్
- జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి
- మూడవ విడత ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం



**కామారెడ్డి డిసెంబర్15( సమయం న్యూస్) :** ఈ నెల 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరగనున్న బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోనిబాన్సువాడ, బిచ్కొంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్ద కోడపగల్ మండలాలలో చేపట్టవలసిన ఏర్పాట్ల పై జిల్లా పాలనాధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ , జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జడ్పీ సీఈఓ, ఆర్డీఓలు, డీఆర్డీఓ, డీఎల్పీఓ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ జనరల్ అబ్జర్వర్ లు మాట్లాడుతూడిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ సక్రమంగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలనీ, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలనీ, అలాగే భోజన వసతులు కల్పించాలని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా సరిపడా సిబ్బందిని నియమించుకోవాలని

పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తిచేయాలన్నారు.పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన అన్ని నివేదికలను నిర్దేశిత సమయంలో, నిర్దేశిత ఫార్మాట్లలో టి-పోల్ యాప్ ద్వారా సబ్మిట్ చేయాలి.

అలాగే కౌంటింగ్ కేంద్రాలలో వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ హాల్ కూడా విశాలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు అంశాలపై సూచనలు సలహాలు చేశారు.ఎన్నికల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆన్నారు.

# మరోసారి సత్తాను ప్రదర్శించిన కాంగ్రెస్

- రెండో విడతలో కూడా అత్యధిక పంచాయతీలలో గెలుపు
- ఉనికిని ప్రదర్శించిన విపక్షాలు
- ఏకగ్రీవాలలో కూడా హస్తం మే నెంబర్ వన్

**ఖమ్మం , డిసెంబర్ 15 : ( సమయం న్యూస్ ) :** గ్రామ పంచాయతీల కు జరిగిన రెండవ విడత ఎన్నికలలో సైతం మరోసారి అధికార పార్టీ కాంగ్రెస్ తన సత్తాను ప్రదర్శించింది. రెండో విడతలో కూడా అత్యధిక పంచాయతీలను గెలుచుకుంది. మొదటి విడతలో మంచి ప్రదర్శన చూపించని విపక్షాలు రెండో విడతలో తమ ఉనికిని మంచి విజయాలతో ప్రదర్శించాయి. రెండవ విడతలో సైతం కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలలో నెంబర్ వన్ గా నిలిచింది. రెండవ విడత పంచాయితీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో గల కూసుమంచి ,నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం ,ఖమ్మం రూరల్, ముదిగొండ , కామేపల్లి మండలాల లో మొత్తం 183 గ్రామపం చాయతీలకు గాను 113 పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. బీఆర్ఎస్ 42 ,సిపిఎం 13 , సిపిఐ 4 పంచాయతీలలో గెలుపొందాయి. మొదటి విడత కన్నా రెండవ విడతలో అత్యధిక పోలింగ్ నమోదయింది. ఖమ్మం జిల్లాలో ఈ ఆరు మండలాలలో మొత్తం 28 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా అందులో 18 పంచాయతీలలో విజయ పతాకాన్ని కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరింపజేసింది. బీఆర్ఎస్ 1 , మాస్ లైన్ 1 , సిపిఐ 3 పంచాయితీలను ఏకగ్రీవం చేసుకున్నాయి. ఇదిలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్నపురెడ్డి పల్లి , అశ్వరావుపేట ,చెండ్రుగొండ, చుంచుపల్లి ,దమ్మపేట, ములకలపల్లి, పాల్వంచ మండలాలలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగగా అత్యధిక పంచాయ తీలను మరోసారి కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏడు మండలాల్లో మొత్తం 138 గ్రామపంచాయతీలు ఉం డగా 8 0 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తర్వాత స్థానాలలో బీఆర్ఎస్ 31 , సిపిఐ 21, సిపిఎం 5 , ఇతరులు 17 పంచాయతీలను వశం చేసుకున్నారు.



## స్టేట్ ర్యాంకర్లు జీవితంలో స్థిరపడి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, డిసెంబర్ 15( సమయం న్యూస్ ) :** అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో ఎం.పి. హెచ్.డబ్ల్యు (ఫిమేల్) పరీక్షా ఫలితాలలో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థినులకు కలెక్టర్ మిఠాయిలు పంచిఅభినందించారు. రాష్ట్రస్థాయిలో రెండు, నాలుగు, ఐదు, ఏడు, ఎనిమిది, పదవ ర్యాంకులు, జిల్లాస్థాయిలో మొదటి 15 ర్యాంకులు సాధించటంతో పాటు గత మూడేళ్లుగా వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకుల్ని కైవసం చేసుకోవడానికవిద్యార్థినులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేతను కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పేద విద్యార్థినులు,ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారు స్థానిక మహిళా ప్రాంగణంలో చదువుకొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పుడే ఒక లక్ష్యాన్నిఏర్పరుచుకొని తదనుగుణంగా శ్రమిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, దీనికి ఈ ఫలితాలే తార్కానమని తెలిపారు. ఇంతటితో ఆగకుండా మరింత ప్రతిభతో ముందుకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగాలను సైతం సాధించి తమ కాళ్ళపై తాము నిలబడాలని అభిలాషించారు.

ర్యాంకులు పొందినవారు

1. జబ్బా పావని -స్టేట్ రెండవ ర్యాంకు
2. మచ్చా శ్రావణి- స్టేట్ నాల్గవ ర్యాంకు
3. దేవత్ సంధ్యవిక -స్టేట్ 5వ ర్యాంక్
4. చిదిం మౌనిక- స్టేట్ 7 వ ర్యాంకు
5. బానోతు కల్పన-స్టేట్ 8 వ ర్యాంకు
6. పగిడిపల్లి రాజేశ్వరి- స్టేట్ 10 వ ర్యాంకు

ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది నాగ సరస్వతి, స్పందన, మల్లిక, సుదీర్, సుకన్య, మౌనిక, లాలయ్యతదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా బాన్సువాడలో ముమ్మర ప్రచారం





**బాన్సువాడ డిసెంబర్ 15(సమయం న్యూస్) :** బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా బాన్సువాడ రూరల్, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో ముమ్మర ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ ప్రచారంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.బాన్సువాడ రూరల్ మండలం బోర్లం గ్రామంలో జరిగిన ప్రచారంలో, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన సర్పంచ్ అభ్యర్థి మన్నె రమేష్‌కు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఏడె పద్మ మోహన్‌కు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే అంకోల్ గ్రామంలో సుంచు జమున మోహన్‌కు ఉంగరం గుర్తుపై మద్దతు ఇవ్వాలని కోరారు.బీర్కూర్ మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి మేకల విఠల్‌కు టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేయాలని, బరంగేడ్గి గ్రామంలో గోండ్ల శ్రీనివాస్‌కు కత్తెర గుర్తుపై, వీరాపూర్ గ్రామంలో కూర్మ సునీత గంగాధర్‌కు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మొదటి విడత ఎన్నికల ఫలితాల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే అధికార పార్టీ మద్దతుతో పనిచేసే సర్పంచ్‌లను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో బాన్సువాడ రూరల్, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- డీఎస్పీ నల్లపు లింగయ్య.
- ప్రజల భద్రత పై బరోసా కల్పించడం కోసమే ఫ్లగ్ మార్చ్.



**ఉట్కూరు మండలం, డిసెంబర్,15(సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో మూడో విడత ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్రంలో ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, లోకల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు ఈ ఫ్లగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, నిర్భయంగా ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం, ఓటు మన హక్కు అనే నినాదాలతో ఈ ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన మరియు అతి-సున్నితమైన గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఇతరులను భయపెట్టేందుకు ప్రయత్నించినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో కేవలం పోలీసుల పాత్రే కాక, ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని డీఎస్పీ అన్నారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ రామ్ లాల్, ఎస్సై లు రమేష్, భాగ్య లక్ష్మి రెడ్డి, ఎస్ ఎం నవీద్, అశోక్ బాబు, రేవతి, ఆచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా ఎరువులు

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ



**నిజామాబాద్, డిసెంబర్ 15 ( సమయం న్యూస్):** జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. డిచ్పల్లి మండలం సుద్దులం సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. యాసంగి సీజన్ కు సంబంధించి జిల్లాకు 32 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, క్రమం తప్పకుండా ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా చూస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకేసారి ఎరువులను కొనుగోలు చేసి అట్టిపెట్టుకోకుండా, విడతల వారీగా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులు తీసుకోవాలని హితవు పలికారు. దీనివల్ల ఇతర రైతులకు కూడా ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని, డ్రోన్ వినియోగం ద్వారా ఎరువుల వాడకం గురించి ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు తావు కల్పించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, ఖరీఫ్ సీజన్ లో తమకు పూర్తి స్థాయిలో ఎరువులు లభించాయని, ఎలాంటి కొరత తలెత్తలేదని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, తహసిల్దార్ సతీష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# మూడో విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.
- జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో
- మూడో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి.



**నారాయణ పేట డిసెంబర్15( సమయం న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడో విడతలో ఎన్నికలు జరుగనున్న మక్తల్, మాగనూరు కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 920 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పథకాల లో రాయితీ లు పొందేందుకు ఫార్మర్ ఐ డి తప్పని సరి

- జిల్లా కలెక్టర్

**జనగాం డిసెంబర్15( సమయం న్యూస్) :** జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధనధాన్య యోజన పథకం ద్వారా వ్యవసాయ పశుసంవర్ధక,పట్టు పరిశ్రమ, ఉద్యాన, మత్స్య శాఖ ఇతర వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాల ద్వారా లభించే రాయితీలను పొందడానికి ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరని... జిల్లాలోని అందరూ రైతులు తప్పనిసరిగా వారి పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కాని దగ్గర్లోని మీసేవ కేంద్రాలలో కానీ సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు అగ్రి స్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా...కేంద్ర-రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చుని... సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరన్నారు

రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుతుందని.....బీమా, సబ్సిడీలు, రుణాలు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయన్నారుఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుందని..భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభమన్నారు.స్పష్టమైన గుర్తింపుతో



మోసాలు తగ్గుతాయ న్నారు. ఆధార్ కార్డు నంబర్,భూమి పాస్ బుక్ వివరాలు, ఆధార్కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్ తప్పని సరిగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) కు అవసరమైన పత్రాలు అవసరమన్నారుఇప్పుడు మీదగ్గర లోని మీ-సేవ కేంద్రాల్లో కేవలం రూ. 15/- మాత్రమే (అన్ని పన్నులు కలుపుకుని) చెల్లించి నమోదు చేసుకునే అవకాశం కల్పిం చినట్లు.. అలాగే...రైతు వేదికలోని వ్యవసాయ విస్తర ణాధికారి ద్వారా ఉచితంగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ. డి) నమోదు చేసుకో వచ్చున్నారు.

# మూడో విడత పోలింగ్ జరిగే మండలాల్లో ప్రచార కార్యక్రమాలు నిషేధం-కలెక్టర్



**నారాయణపేట, డిసెంబర్,15(సమయం న్యూస్) :** జిల్లాలో మూడో విడత గ్రామ పం చాయతీ ఎన్నికలు జరిగే మక్తల్, మాగనూరు, కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల పరిధి లో ఈ నెల 15 సోమవారం సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారాన్ని ముగించాలని, సాయంత్రం 5 గంటల తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేధం అని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. మూడో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 17న ఆయా మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుందని ఆమె తెలిపారు. ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని ఆమె తెలిపారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రానికి మక్తల్ నియోజకవర్గంలో ప్రచార పర్వానికి తెర పడింది. కాగా ఈ నెల 15వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లాలో మూడవ దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్



**వికారాబాద్,డిసెంబర్,15(సమయం న్యూస్) :** జిల్లాలోని పరిగి, కుల్కచర్ల, దోమ, చెన్గోముల్ మరియు చౌడాపూర్ మండలాల పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడవ దశ పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు సోమవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో మొత్తం 145 పోలింగ్ లొకేషన్లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు, ఈ బందోబస్త్ విధుల కోసం సుమారు 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నేటి సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారం భమైందని, పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, లేదా సామాజిక మాధ్యమాలలో తప్పుడు, విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా,సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

# ర్యాండమైజేషన్ ద్వారా మూడవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు



**సంగారెడ్డి, డిసెంబర్ 15 ( సమయం న్యూస్). :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. అదేవిధంగా మైక్రో అబ్జర్వర్లనుర్యాండమేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , మ్యాన్ పవర్ నోడల్ అధికారి, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేటి నుండి 17 వ తేదీ మధ్యాహ్నం 1 గంటల వరకు నిశ్శబ్ద కాలంలో అమలులో ఉంటుంది.

**జనగాం డిసెంబర్15( సమయం న్యూస్). :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో... మూడవ విడత పోలింగ్ ఈ నెల 17 వ తేదీ న...పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారుతెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్%-%214 నిబంధనలను అనుసరించి, జనగాం జిల్లాలో ఈ నెల 17 న పోలింగ్ జరగనున్న దేవరోప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందన్నారు15.12.2025 సాయంత్రం 5:00 గంటల నుండి17.12.2025 మధ్యాహ్నం 1:00 గంటల వరకు...ఈ కాలంలో సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది కార్యకలాపాలు పూర్తిగా నిషేధితమన్నారుఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించకూడదుసినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదుసంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదుఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 %-% సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు...సంబంధిత అధికారులు ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు

# మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి



**హన్మకొండ డిసెంబర్15( సమయం న్యూస్).:** ఈ నెల 17న జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ ల సమక్షంలో సోమవారం నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల వారీగా ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లాలో మూడవ విడతలో గల 68 గ్రామ పంచాయతీల సర్పంచ్, 634 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 626 ప్రిసైడింగ్ అధికారులు, ఓ. పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగింది.ర్యాండమైజేషన్ ప్రక్రియలో డిఆర్.డి.ఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జెడ్పి సీఈఓ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారుల పాత్ర కీలకం,

- మూడవ విడత ఎన్నికలు విజయవంతనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్ డిసెంబర్15( సమయం న్యూస్).:** సోమవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, లతో కలిసి పంచాయతీ ఎన్నికలు -25, మూడవ విడత ఎన్నికల జరిగే (6) డోర్నకల్, కురవి, సిరోలు, మరిపెడ, కొత్తగూడ, గంగారం మండలాల జోనల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి, రెండవ విడతలలో అందరూ సమన్వయంతో కలిసి పని చేసి విజయవంతం చేయడం జరిగిందన్నారు,మూడవ విడత అదేవిధంగా కమిషన్ సూచించిన ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, యంత్రాంగం ప్రోటోకాల్ ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, అందరూ వారికి సూచించిన ప్రకారం జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు,

ఆరు మండలాలకు (13) మంది జోనల్ అధికారులను నియమించడం జరిగిందని, వారు అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, మండల ప్రత్యేక అధికారులు,రిటర్నింగ్ అధికారులు,రూట్ అధికారులు,ఎంపీడీఓ,ఎన్నికల సిబ్బంది తో సమన్వయంతో పనిచేయాలని,పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్ల లో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా ముందస్తుగా సరి చూసుకోవాలిని, బ్యాలెట్, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ లలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి, త్రాగునీరు, టెంట్స్ చైర్స్ సదుపాయాలు కల్పించాలని సూచించారు,

అనంతరం జిల్లా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ కుమార్, జోనల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు,ఈ సమావేశంలో (13) మంది జోనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్-15( సమయం న్యూస్). :** వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన వీ-హబ్ లో సిసి కేమేరాలు, ఏసీ లను త్వరగా ఫిక్స్ చేసి 3 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాదానికి 100 రోజుల కార్యాచరణ

## సీనియర్ సివిల్ జుడ్జే శ్రీమతి వింధ్య నాయక్.

**నారాయణ పేట డిసెంబర్15( సమయం న్యూస్).**

గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర న్యాయ సే వల అథారిటీ సభ్య కార్యదర్శి హైదరాబాద్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాల్య వివాహ రహిత భారత్ (బాల్ వివాహ్ ముక్త్ భారత్) కోసం 04.12.2025 నుండి 100 రోజుల ఇంటెన్సివ్ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది మరియు (అవగాహన, మద్దతు, సహాయం % చర్య) ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలును వేగవంతం చేయడానికి ప్రారంభించింది. దీనిలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం లీగల్ సర్వీసెస్ కార్యదర్శి శ్రీమతి వింధ్య నాయక్ అధ్యక్షతన "బాల్ వివాహ ముక్త్ భారత్ కోసం 100 రోజుల కార్యాచరణ కోసం పారా లీగల్ వాలంటీర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు కార్యకర్తలకు శిక్షణ/రిఫ్రెషర్ సెషన్‌లను కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు ఏమిటి? బాల్య వివాహాలు అంటే ఏమిటి?, బాల్య వివాహ చట్టం అంటే ఏమిటి?, బాల్య వివాహాలను ఎలా అరికట్టాలి? బాల్య వివాహాల నివారణ, పిల్లల రక్షణ, పిల్లల హక్కులుపై గ్రామసభలు, పంచాయతీలు, కమ్యూనిటీ కేంద్రాలు మరియు మార్కెట్లు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర ప్రదేశాలలో అవగాహన ప్రచారాన్ని చెయ్యాలని ఆదేశించింది. దేనిలో భాగంగా అంగన్వాడి కార్మికుల పాత్ర, ఆశా కార్యకర్తల



పాత్ర గురించి వివరించి పారా లీగల్ వాలంటీర్స్ కు 100 రోజుల ఇంటెన్సివ్ అవగాహన ప్రచారాన్ని సహకరించాలి ఆదేశించారు. తదుపరి జిల్లా బాలల రక్షణ అధికారి మరియు బాలల సంక్షేమ కమిటీ వారు మాట్లాడుతూ "బాల్య వివాహ నిరోధక చట్టం" అనే పదం బహుశా భారతదేశంలోని బాల్య వివాహ నిషేధ చట్టం, 2006ను సూచిస్తుంది , ఇది మునుపటి 1929 బాల్య వివాహ నిరోధక చట్టంస్థానంలో వచ్చింది . 2006 చట్టం బాల్య వివాహాలను నిషేధించే ప్రస్తుత చట్టం, ఇది 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మగ మరియు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడ పిల్లలను నిర్వచిస్తుంది మరియు ఇది అటువంటి వివాహాలను రద్దు చేయడానికి జరిమానాలు మరియు చట్రాన్ని అందిస్తుంది. పిల్లల రక్షణ, పిల్లల హక్కులు, బాల్య వివాహాల నివారణ పై విహరించారు. తదుపరి న్యాయ మూర్తి గారు పారా లీగల్ వాలంటీర్స్ కు 100 రోజుల కార్యాచరణ కోసం తగిన బ్యానర్స్ మరియు స్టిక్కర్స్ అందజేసారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ కార్యదర్శి శ్రీమతి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జుడ్జే బి మనోజ్ , అడిషనల్ జూనియర్ సివిల్ జుడ్జే అవినాష్, కే.లక్ష్మీపతి గౌడ్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ , జిల్లా బాలల రక్షణ అధికారి జిల్లా బాలల రక్షణ యూనిట్ తరుపున కరిష్మా , బాలల సంక్షేమ కమిటీ తరుపున శ్యామల సభ్యురాలు), అంగన్వాడి కార్మికులు, ఆశా కార్యకర్తలు మరియు పారాలీగల్ వాలంటీర్లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థుల మద్దతు గా ఎన్నికల ప్రచారం

**బాన్సువాడ డిసెంబర్15( సమయం న్యూస్).:** బాన్సువాడ నియోజక వర్గం బాన్సువాడ రూరల్, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారుబాన్సువాడ రూరల్ మండలం బోర్లం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన సర్పంచ్ అభ్యర్థి శ్రీ మన్నె రమేష్ గారికి మీ విలువైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసి మన్నె రమేష్ గారిని అత్యధిక మెజారిటీ తో సర్పంచ్ గా గెలిపించాలని కోరారునసు-రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులును,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి ఏడె పద్మ మోహన్ గారి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి శ్రీమతి ఏడె పద్మ మోహన్ గారిని బారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు నసురులబాద్ మండల పరిధిలోని అంకోల్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి సుంచు జమున మోహన్ గారికి మద్దతుగా ఉంగరం గుర్తు పై ఓటు వేసి శ్రీమతి సుంచు



జమున మోహన్ గారిని బారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు బీర్కూర్ మండల కేంద్రంలో జరిగిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి శ్రీ మేకల విఠల్ గారికి మద్దతుగా టీవీ రిమోట్ గుర్తు పై ఓటు వేసి శ్రీ మేకల విఠల్ గారిని బారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి శ్రీ గోండ్ల శ్రీనివాస్ గారికి మద్దతుగా కత్తెర గుర్తు పై ఓటు వేసి శ్రీ గోండ్ల శ్రీనివాస్ గారిని బారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి కుర్మ సునీత గంగాధర్ గారికి మద్దతుగా ఉంగరం గుర్తు పై ఓటు వేసి శ్రీమతి కుర్మ సునీత గంగాధర్ గారిని బారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ ఎన్నికల ప్రచారంలో బాన్సువాడ రూరల్ మరియు నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల మరియు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# డివిజన్ ల పునర్విభజన పై మేయర్, కమిషనర్ లతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల భేటీ

**హైదరాబాద్ డిసెంబర్15( సమయం న్యూస్) :** జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లతో నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సోమవారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్లతో కలిసి కార్పొరేటర్లు మేయర్ , కమిషనర్ లను విడి విడిగా కలిశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై మేయర్, కమిషనర్ లతో వేరు వేరుగా కలిసి చర్చించారు. తమ డివిజన్ ల పునర్విభజన కు సంబంధించి ఫిర్యాదులను తెలియజేశారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ...డివిజన్ల పునర్విభజనపై అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను సభ్యులు తెలిపేందుకు మంగళవారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న జెనరల్ బాడీ మీటింగ్ లో మాట్లాడే అవకాశం ఇస్తామని మేయర్ ఎమ్మెల్యే లు, కార్పొరేటర్ లకు తెలిపారు.మీటింగ్ లో సభ్యులు ఇచ్చే ఇన్ పుట్ లను ప్రభుత్వానికీ నివేదిస్తామని మేయర్ తెలిపారు.అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతి




పత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామన్నారు.గ్రేటర్ హైదరాబాద్ లో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు.ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య బాగా పెరిగింది. కొన్నిచోట్ల హద్దులు, కొత్త డివిజన్లపై జీహెచ్ఎంసీకి అభ్యంతరా ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్, కమీషనర్ ను కలిశారు.

# లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
- సీనియర్ సిటిజన్ ల లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా జడ్జి

**పెద్దపల్లి, డిసెంబర్-15( సమయం న్యూస్) :** లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ పెద్దపల్లి ఆధ్వర్యంలో



తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి సోమవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్యానల్ న్యాయవాదులు ఎస్.అశోక్ కుమార్, లీగల్ వాలంటరీ ఎస్.మల్లేష్ అందుబాటులో ఉంటారని, పిల్లలతో సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధ తల్లిదండ్రులు ఇక్కడ తమ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, న్యాయ సేవ ప్రాధిక సంస్థ అధికారులు శేఖర్, అశోక్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మెస్సీ ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లే..!




లియోనల్ మెస్సీ మన గడ్డ మీద అడుగుపెడుతున్నాడు అంటే ఫుట్ బాల్ అభిమానులంతా అతని ఆటను చూడొచ్చు అని ఆశపడ్డారు. ప్రపంచంలో అత్యధిక మంది వీక్షించే ఈ గేమ్‌లో గొట్ వస్తున్నాడు అంటే... కళ్ల ముందే మాయచేసే అతని పాదాల మాయాజాలాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చని సగటు అభిమాని ఆశపడ్డాడు. హైదరాబాద్‌లో మెస్సీకి..తెలంగాణ సీఎంకు మ్యాచ్ ఉంటుందని కూడా ప్రచారం చేశారు. కానీ మెస్సీ మన హైదరాబాద్‌లోనే కాదు.. కోల్‌కతా, ముంబైలలో ఎక్కడా మ్యాచ్ ఆడలేదు. ఫుట్‌బాల్ అంటే పిచ్చి ఉన్న కోల్‌కతా ప్రేక్షకులైతే.. మైదానాన్ని ధ్వంసం చేసి పడేశారు. జనాలు అంత అశపడుతున్నా.. మెస్సీ ఎందుకు కాలు కదపలేదు. హైదరాబాద్‌లో అయినా కోల్‌కతానే కాదు.. ఇంకెక్కడా మెస్సీ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడడు. దీనికి కారణం ఈగో కాదు ..దీనికి అనేక ఆర్థిక లావాదేవిలు, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, రిస్క్ అసెస్‌మెంట్, ఇన్సూరెన్స్ ఇలా చాలా కారణాలున్నాయి. మెస్సీ అనే వ్యక్తి కేవలం ఓ ఫుట్ బాలర్ కాదు. అతను వేల కోట్ల రూపాయల అసెట్. అతని ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లతో ముడిపడి ఉంటుంది. అతను మాట్లాడినా.. కాలు కదిపినా లేదా కదపకపోయి నా.. చాలా "లెక్కలు" ఉంటాయి. ఖాళీగానే ఉన్నాడు కదా.. ట్రాక్ ప్యాంట్ ఎందుకు.. షార్ట్స్ వేసుకుని వచ్చేయొచ్చుగా అన్నట్లు ఉండదు. అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు.అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు.ఇన్సూరెన్స్ ఉందికదా.. ఇక ఆడటానికి ఏమైంది అనుకోవచ్చు. ఈ బీమా అనేది అధికారిక మ్యాచ్‌లు, యూరో లీగ్ వంటి పెద్ద వాటికే కవర్ అవుతుంది. దేశాల మధ్య పోటీలు, ప్రతిష్టాత్మక లీగ్‌మ్యాచ్‌లకు ..వాటి ప్రాక్టీస్ సెషన్లు క్లబ్ అనుమతించిన ట్రైనింగ్ సెషన్లువంటి వాటికి మాత్రమే ఇవి వర్తిస్తాయి. అయితే ఎగ్జిబిషన్, చారిటీ, ప్రమోషనల్ మ్యాచ్‌లు మాత్రం ఈ పరిధిలోకి ఆటోమేటిగ్‌గా వచ్చేయవు. ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను కవర్ చేయాలంటే క్లబ్, మెడికల్ టీమ్, ఇన్సూరెన్స్ కంపెనీ మూడు కలిసి ప్రత్యేక అనుమతి ఇవ్వాలి. అదనంగా కోట్లలో ప్రీమియం చెల్లించాలి. అంతా చేసినా రిస్క్ మాత్రం అలాగే ఉంటుంది. ఇలాంటి మ్యాచ్‌లతో గాయం అయితే కెరీర్ మొత్తం ఆగిపోతుంది. అది మెస్సీ ఒక్కడికే ఇబ్బంది కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారా సామ్రాజ్యం దెబ్బతింటుంది. అందుకే పెద్దగా ప్రయోజనం లేని ఎగ్జిబిషన్ చారిటీ మ్యాచ్‌ల కోసం క్లబ్‌లు మెస్సీ లాంటి ఆటగాడితో రిస్కులు చేయవ్.. కాబట్టి చాలా కఠినంగా ఈ మ్యాచ్‌లకు 'నో' చెబుతారు, మెస్సీ లాంటి ఆటగాడు.. వన్ టైమ్ వండర్ కాదు.. ఈ ఒక్కరోజుకే స్టార్ కాదు. అతనొక లాంగ్‌టర్మ్.. హై రిటర్న్ అసెట్. బిజినెస్ పరిభాషలో అతనొక ఆస్తి.. అతనే ఓ ఆర్థిక వ్యవస్థ. కాబట్టి అలాంటి వ్యవస్థను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలూ జరుగుతాయి. ఇదంతా మనం షార్ట్స్ వేసుకుని.. బూట్లు తగిలించుకుని గ్రౌండ్‌లోకి దిగినంత ఈజీ కాదు.

# మెస్సిని కలిసిన ఐసీసీ ఛైర్మన్ జై షా

అర్జెంటినా ఫుట్‌బాస్ దిగ్గజం లియోనల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా పర్యటన ముగిసింది. సోమవారం దిల్లీ ఈవెంట్‌తో మెస్సి టూర్ కంప్లీట్ అయ్యింది. మూడు రోజులుగా భారత పర్యటనలో ఉన్న మెస్సి సోమవారం దిల్లీలో సందడి చేశాడు. దిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెస్సి పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మెస్సిని ఐసీసీ ఛైర్మన్ జై షా, దిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ కలిశారు.మెస్సికి జై షా స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. మెస్సికి భారత క్రికెట్ జట్టు జెర్సీ, బ్యాట్‌ను బహుకరించాడు. అలాగే మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్ టికెట్ ఇచ్చారు. ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో USAను ఢీ కొట్టింది. ఫిబ్రవరి 7న వాంఖడే వేదికగా జరిగే ఈ మ్యాచ్‌ను చూసేందుకు రావాలని మెస్సిని జై షా కోరాడు. ఈ మేరకు మ్యాచ్‌కు సంబంధించిన టికెట్‌ను అతడికి అందించాడు. ఇక ఈ ఈవెంట్‌లో మెస్సి పిల్లలతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడాడు. అతడిని చూసేందుకు వేలాది ప్రేక్షకులు వచ్చారు.ఈ సందర్భంగా మెస్సి స్టేడియంలోని ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపాడు. తాను మళ్లీ కచ్చితంగా భారత్‌కు వస్తానని చెప్పాడు. "భారత్‌లో గతకొన్ని రోజులుగా మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు. ఇది నాకు ఓ ప్రత్యేకమైన అనుభవం. ఇక్కన నేను ఉన్నది మూడు రోజులే. తక్కువ సమయంలోనే మీ నుంచి ఇంత ప్రేమ పొందడం చాలా అద్భుతంగా ఉంది. నాపై మీకు అభిమానం ఉంటుందని తెలుసు. కానీ ఇక్కడ ప్రత్యక్షంగా అనుభవించడం అద్భుతంగా ఉంది. మీ ప్రేమకు ధన్యవాదాలు. కచ్చితంగా ఏదో ఒక రోజు మళ్లీ భారత్‌కు వస్తాను. అందరికీ ధన్యవాదాలు" అని మెస్సి తెలిపాడు. కాగా, ఈ టూర్‌లో మెస్సి తొలుత కోల్?కతా ఈవెంట్?లో పాల్గొన్నాడు. ఈనెల 13న భారత్‌కు వచ్చిన అతడు తొలుత కోల్?కతాలో పర్యటించాడు. అక్కడ తన 70 అడుగుల విగ్రహాన్ని వర్చువల్?గా ప్రారంభించాడు. అనంతరం వివేకానంద యువభారతి సాల్ట్ లేక్ స్టేడియంలో ఈవెంట్?లో పాల్గొన్నాడు. అయితే ఈ ఈవెంట్ ఫెయిల్ అయ్యింది! భద్రతా కారణాల వల్ల మెస్సి 20 నిమిషాల్లోనే మైదానం వీడాడు. దీంతో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ బాటిళ్లు, కుర్చీలు మైదానంలోకి విసిరేశారు. అలాగే భారీ సంఖ్యలో అభిమానులు గ్రౌండ్‌లోకి దూసుకొచ్చారు. దీంతో గందరగోళం పరిస్థితి ఏర్పడింది. అనంతరం ఈవెంట్ ఆర్గనైజర్ శతద్రు దత్తాను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రేక్షకులకు టికెట్ డబ్బులు పూర్తిగా రిఫండ్ చేస్తామని ఆర్గనైజర్ ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. కోల్‌కతా తర్వాత అదే రోజు రాత్రి హైదరాబాద్‌లో పర్యటించాడు. ఇక్కడ ఉప్పల్ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రెండ్‌షిప్ మ్యాచ్ ఆడాడు. దాదాపు గంటసేపు స్టేడియంలో గడిపాడు. అనంతరం మెస్సిని సీఎం సత్కరించారు. ఇక్కడ్నుంచి మెస్సి ముంబయికి వెళ్లాడు. ఆదివారం ముంబయి వాంఖడేలో క్రికెట్ గాడ్ సచిన్ తెండుల్కర్‌తో కలిశాడు. మెస్సికి సచిన్ వరల్డ్‌కప్ జెర్సీ ఇవ్వగా, మెస్సి రిటర్న్‌లో సచిన్‌ను ఫుట్‌బాల్ ఇచ్చాడు.

# రిషబ్ పంత్ రికార్డ్ బ్రేక్ అవుతుందా..?




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మినీ వేలం క్రికెట్ అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మినీ వేలం డిసెంబర్ 16వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబిలో షురూ కానుంది. మొత్తం 10 జట్లు కలిపి రూ. 237.55 కోట్ల పర్స్ అందుబాటులో ఉండగా, సుమారు 350 మంది ఆటగాళ్లు వేలంలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే జట్లలో ఖాళీలు పరిమితంగా ఉండటంతో.. వీరిలో కేవలం 77 మంది ఆటగాళ్లకు మాత్రమే ఒప్పందాలు దక్కే అవకాశం ఉంది. ఈ మినీ వేలంలో బేస్ ధరల విషయంలోనూ ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. అత్యధికంగా 40 మంది ఆటగాళ్లకు రూ. 2 కోట్ల బేస్ ధర ఉండగా, అత్యల్పంగా 227 మంది ఆటగాళ్లకు రూ. 30 లక్షల బేస్ ధర నిర్ణయించారు. సాధారణంగా మినీ వేలంలో జట్లు కొద్దిమంది కీలక ఆటగాళ్లపై భారీ మొత్తాలు వెచ్చిస్తుంటాయి. ఇప్పటివరకు వేలం చరిత్రలో ఆరుగురు ఆటగాళ్లు రూ. 16 కోట్లకు పైగా ధరకు అమ్ముడుపోయారు. గత మెగా వేలంలో రిషబ్ పంత్ రూ. 27 కోట్లకు లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేయడంతో చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఈ వేలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహిస్తోంది. ఐపీఎల్ తో పాటు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ను కూడా భారత క్రికెట్ నియంత్రణ మండలినే నిర్వహిస్తుంది. ఈసారి కూడా వేలం నిర్వాహకురాలిగా మల్లికా సాగర్ బాధ్యతలు చేపట్టనుంది. డిసెంబర్ 16న ఒకే రోజు ఈ మినీ వేలం పూర్తవుతుంది. ఐపీఎల్ లో ప్రతి మూడేండ్లకు ఓసారి మెగా వేలం జరుగుతుంది. ఆ సమయంలో జట్లు కేవలం ఆరుగురు ఆటగాళ్లను మాత్రమే నిలుపుకోగలవు. అయితే మెగా వేలాల మధ్యలో, జట్లకు అవసరమైన మార్పులు చేసుకునేందుకు మినీ వేలాలు నిర్వహిస్తారు. 2025 ఐపీఎల్ కోసం ఇప్పటికే మెగా వేలం పూర్తవడంతో, 2026, 2027 సీజన్ల కోసం ఈ మినీ వేలాలు నిర్వహిస్తున్నారు. ఈ వేలాల్లో తక్కువ మంది ఆటగాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తారు. కాబట్టి వీటిని మినీ వేలాలుగా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా 1,390 మంది ఆటగాళ్లు ఈ వేలానికి నమోదు చేసుకున్నప్పటికీ.. జట్ల ఆసక్తిని బట్టి 350 మంది ఆటగాళ్లను మాత్రమే షార్ట్‌లిస్ట్ చేసింది. రేపటి వేలంలో ఈ ఆటగాళ్లకే అవకాశం లభించనుంది. జట్లలో ఖాళీల విషయానికి వస్తే, కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా 13 ఖాళీలు ఉన్నాయి. వారు ఇప్పటివరకు కేవలం 12 మంది ఆటగాళ్లను మాత్రమే నిలుపుకున్నారు. పంజాబ్ కింగ్స్ వద్ద మాత్రం కేవలం నాలుగు ఖాళీలే ఉన్నాయి. ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ వద్ద ఐదు ఖాళీలు ఉన్నాయి. ఒక జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లు ఉండే అవకాశం ఉంది. పర్స్ పరంగా చూసినట్లయితే.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద రూ. 64.30 కోట్లతో అత్యధిక మొత్తం అందుబాటులో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ. 43.40 కోట్లు ఉన్నాయి. ముంబై ఇండియన్స్ వద్ద మాత్రం కేవలం రూ. 2.75 కోట్ల పర్స్ మాత్రమే మిగిలి ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు రూ. 21 నుంచి రూ. 26 కోట్ల మధ్య పర్స్ కలిగి ఉన్నాయి. పది జట్లు ఇప్పటివరకు 173 మంది ఆటగాళ్లను నిలుపుకున్నాయి. వీరిలో 45 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. మొత్తం 250 మంది ఆటగాళ్లను జట్లు కలిగి ఉండే అవకాశం ఉంది. అందులో 80 మంది విదేశీయులు ఉండాలి. అంటే ఈ మినీ వేలంలో 77 స్లాట్లు మాత్రమే ఉన్నాయి. వాటిలో 25 విదేశీ ఆటగాళ్లకు, 52 భారతీయ ఆటగాళ్లకు అవకాశం ఉంటుంది. వేలానికి ముందు ట్రేడింగ్ విండోలో ఎనిమిది మంది ఆటగాళ్లు జట్ల మధ్య ఎక్స్ఛేంజ్ అవుతుంటారు. సంజు సామ్సన్ రాజస్థాన్ నుంచి చెన్నైకి, రవీంద్ర జడేజా చెన్నై నుంచి రాజస్థాన్‌కు, మహమ్మద్ షమీ హైదరాబాద్ నుంచి లక్నోకు మారడం ఈ ట్రేడ్లలో ముఖ్యమైనవిగా ఉన్నాయి. మినీ వేలంలో ఆటగాళ్ల నిలుపుదలపై లిమిట్ లేదు. జట్లు కావాలంటే తమ మొత్తం జట్టును నిలుపుకోవచ్చు. బేస్ ధరలు రూ. 30 లక్షల నుంచి రూ. 2 కోట్ల వరకు ఉంటాయి. వేలం అంతర్జాతీయ ఆటగాళ్లతో ప్రారంభమవుతుంది. మొదట బ్యాట్స్‌మెన్, ఆల్‌రౌండర్లు, వికెట్‌కీపర్లు, బౌలర్లు అనే క్రమంలో పేర్లు వస్తాయి. ఆ తర్వాత అన్‌క్యాప్డ్ ఆటగాళ్ల వేలం జరుగుతుంది. చివర్లో యాక్సిలరేటెడ్ రౌండ్ ద్వారా మిగిలిన ఖాళీలను భర్తీ చేస్తారు. మొత్తానికి.. 19వ సీజన్ మినీ వేలం జట్ల వ్యూహాలు, యువ ఆటగాళ్ల భవితవ్యాలు.. అలాగే భారీ బిడ్డింగ్‌లతో మరోసారి క్రికెట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఈసారి రిషబ్ పంత్ రికార్డును ఎవరు బ్రేక్ చేస్తారో చూడాల్సిందే.

# సూర్య, గిల్ చెలరేగుతారు.. నాది గ్యారంటీ

## విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ




పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ అండగా నిలిచాడు. ఈ ఇద్దరూ ప్రపంచకప్‌లో చెలరేగుతారని, తనది గ్యారంటీ అని చెప్పుకొచ్చాడు.సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మూడు మ్యాచ్‌ల్లో సూర్య, గిల్ దారుణంగా విఫలమయ్యారు. సూర్య వరుసగా 12 (11), 5 (4), 12 (11) పరుగులు చేస్తే.. శుభ్‌మన్ గిల్, 4, 0, 28 పరుగులే చేసి నిరాశపర్చాడు. ఈ ఏడాది సూర్య 213 పరుగులు చేయగా.. శుభ్‌మన్ గిల్ 293 పరుగులే చేశాడు. టీ20 ప్రపంచకప్ ముందు ఈ ఇద్దరూ స్టార్ ఆటగాళ్ల పేలవ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది.ఈ క్రమంలోనే ఈ ఇద్దరిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తుది జట్టులో నుంచి తప్పించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతోంది. సౌతాఫ్రికాతో మూడో టీ20 విజయానంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న అభిషేక్ శర్మ.. తమ కెప్టెన్, వైస్ కెప్టెన్‌కు అండగా నిలిచాడు. 'టీ20 ప్రపంచకప్‌లో సూర్య, శుభ్‌మన్ గిల్.. భారత్‌ను గెలిపిస్తారు. ఇందుకు నాది గ్యారెంటీ. ప్రపంచకప్‌కు ముందు కూడా కీలక ఇన్నింగ్స్ ఆడతారు. శుభ్‌మన్‌తో చాలా కాలంగా కలిసి ఆడుతున్నాను. అతను ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలడు. గిల్ గురించి నాకు బాగా తెలుసు. అతనిపై నాకు పూర్తి నమ్మకం ఉంది. త్వరలో అందరికీ అతనిపై నమ్మకం కలుగుతోంది. సూర్య కూడా పరుగులు చేస్తాడు.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.మరోవైపు తన ఫేలవ బ్యాటింగ్‌పై స్పందించిన సూర్య.. తాను ఫామ్‌లోనే ఉన్నానని స్పష్టం చేశాడు. 'ఫామ్‌లో లేను అనే మాటను నేను అంగీకరించను. నెట్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నా. పరుగులు ఎప్పుడు రావాలో అప్పుడు కచ్చితంగా వస్తాయి.'అని తెలిపాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 117 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్(46 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. మిగతా బ్యాటర్లలో డోనవన్ ఫెర్రెయిరా(15 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 20), అన్రిచ్ నోర్జ్(12) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/25), హర్షిత్ రాణా(2/34), వరుణ్ చక్రవర్తి(2/11), కుల్దీప్ యాదవ్(2/12) రెండేసి వికెట్లతో సత్తా చాటగా.. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలకు చెరో వికెట్ దక్కింది.అనంతరం భారత్ 15.5 ఓవర్లలో 3 వికెట్లకు 120 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మ(18 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 35) తన జోరు కొనసాగించగా.. శుభ్‌మన్ గిల్(28 బంతుల్లో 5 ఫోర్లతో 28), సూర్యకుమార్ యాదవ్(11 బంతుల్లో 2 ఫోర్లతో 12) మరోసారి తడబడ్డారు. తిలక్ వర్మ(34 బంతుల్లో 3 ఫోర్లతో 26 నాటౌట్), శివమ్ దూబే(4 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 10 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశారు.


# షాహిన్ అఫ్రిదిపై సస్పెన్షన్

పాకిస్థాన్ ప్రీమియం బౌలర్‌గా చెప్పుకునే షాహీన్ షా అఫ్రిదికి ఘోర అవమానం ఎదురైంది. నిబంధనలకు విరుద్ధంగా బౌలింగ్ చేయడంతో ఫీల్డ్ అంపైర్ అతని బౌలింగ్‌ను రద్దు చేశాడు. ఓవర్ మధ్యలోనే అతనిపై సస్పెన్షన్ విధిస్తూ ఈ చర్యలు తీసుకున్నాడు. ఈ ఘటన ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో చోటు చేసుకుంది. ఈ అనూహ్య సంఘటనతో అఫ్రిది అవాక్కయ్యాడు. బీబీఎల్‌లో షాహీన్ షా అఫ్రిదికి ఇది అరంగేట్ర మ్యాచ్ కావడం కొసమెరుపు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బిగ్ బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న షాహీన్ షా అఫ్రిది.. మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌తో సోమవారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో రెండు బీమర్స్ వేసి సస్పెన్షన్‌కు గురయ్యాడు. మెల్‌బోర్న్ ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని హైఫుల్ టాస్‌గా వేయగా.. హెల్మెట్‌కు తాకింది. అంపైర్ నోబాల్ ఇవ్వడంతో తొలి బీమర్‌గా వార్నింగ్ ఇచ్చాడు. నాలుగో బంతిని మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ దిశగా ఫుల్‌టాస్ వేసాడు. ఈ బంతిని కూడా అంపైర్ వైడ్‌గా ప్రకటించాడు. ఇక ఐదో బంతిని మరోసారి బీమర్ వేయడంతో అంపైర్ నోబాల్ ఇచ్చి బౌలర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాడు. ఐసీసీ రూల్స్ ప్రకారం ఒకే ఓవర్‌లో రెండు బీమర్స్ వేస్తే బౌలర్‌ను మ్యాచ్ మొత్తం మళ్లీ బౌలింగ్ చేయకుండా సస్పెండ్ విధిస్తారు. షాహిన్ అఫ్రిది విషయంలోనూ ఈ చర్యలే తీసుకున్నారు. మ్యాచ్ రిఫరీ షాహీన్ అఫ్రిదిపై కఠిన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. అతని మ్యాచ్ ఫీజులో కోత విధించే అవకాశం కూడా ఉంది. షాహీన్ అఫ్రిది బౌలింగ్‌ను మెక్‌స్వీనీ పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో 2.4 ఓవర్లు వేసిన షాహిన్ షా అఫ్రిది.. 43 పరుగులు సమర్పించుకున్నాడు. ఇందులో 4 ఫోర్లతో పాటు 2 సిక్స్‌లు, 2 వైడ్స్, 3 నోబాల్స్ ఉన్నాయి. బీబీఎల్ అరంగేట్రంలోనే సస్పెన్షన్‌కు గురైన షాహిన్ షా అఫ్రిదిపై సోషల్ మీడియా వేదికగా జోకులు, మీమ్స్ పేలుతున్నాయి. పాపం.. పాక్ ప్రీమియర్ బౌలర్‌కు ఎంత గతిపట్టే అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మెల్‌బోర్న్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోర్ చేసింది. టీమ్ సీఫెర్ట్(56 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 102) సెంచరీతో చెలరేగగా.. ఓలివర్ పీక్(57) హాఫ్ సెంచరీతో రాణించాడు.

# చీరకట్టులో అనసూయ రాజసం.. గ్లామర్ కవ్వింతలు!

బుల్లితెర నుంచి వెండితెరకు వచ్చి సక్సెస్ అయిన వారిలో అనసూయ భరద్వాజ్ టాప్ లిస్ట్ లో ఉంటారు. యాంకర్గా తన ప్రయాణం మొదలుపెట్టినా, ఇప్పుడు స్టార్ నటిగా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఒకవైపు సినిమాలు, మరోవైపు షోలతో బిజీగా ఉంటూనే.. సోషల్ మీడియాలో తన గ్లామర్తో ఎప్పుడూ ట్రెండింగ్లో ఉండటం ఈ బ్యూటీ స్పెషాలిటీ. తనదైన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులలో చెరగని ముద్ర వేసుకున్నారు. లేటెస్ట్ గా అనసూయ తన ఇన్స్టాగ్రామ్లో షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతున్నాయి. మెటాలిక్ బ్లూ, గోల్డ్ కలర్ కాంబినేషన్ ఉన్న పట్టుచీరలో ఆమె రాజసం ఉట్టిపడేలా కనిపిస్తున్నారు. దీనికి మ్యాచింగ్గా స్లీవ్లెస్ డిజైనర్ బ్లౌజ్ ధరించి, ట్రెడిషనల్ చీరకట్టులోనూ గ్లామర్ డోస్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. ఆమె లుక్ చూస్తుంటే క్లాసీగా ఉంటూనే ఎంతో గ్లామర్ గా, స్టైలిష్గా అనిపిస్తోంది. ఈ ఫొటోషూట్లో హైలెట్ ఆమె హెయిర్ స్టైల్ అనే చెప్పాలి. ఉంగరాల జుట్టును గాలికి వదిలేసి, ఆ కురుల మాటున ఆమె ఇస్తున్న ఎక్స్ప్రెషన్స్ కుర్రాళ్ళను కట్టిపడేస్తున్నాయి. భారీ ఆభరణాల జోలికి వెళ్లకుండా, కేవలం పెద్ద డిజైనర్ చెవిపోగులు, చేతికి నల్లటి గాజులు ధరించి సింపుల్గా మెరిసిపోయారు. హిందీ పాట లిరిక్స్ను క్యాప్షన్గా పెడుతూ, తనలోని లవ్లీ యాంగిల్ను బయటపెట్టారు. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ తనకు తానే సాటి అని అనసూయ ఎప్పుడో నిరూపించుకున్నారు. 'రంగస్థలం'లో రంగమ్మత్తగా, 'పుష్ప'లో దాక్షాయణిగా ఆమె చేసిన పాత్రలు అంత సులభంగా మర్చిపోలేం. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ, స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలను కూడా ఎంచుకుంటూ నటిగా తన పరిధిని రోజురోజుకూ పెంచుకుంటున్నారు. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. సినిమా షూటింగ్లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం అనసూయ ఎప్పుడూ యాక్టివ్గా ఉంటారు. అప్పుడప్పుడు వెస్ట్రన్ వేర్లో షాక్ ఇస్తూనే, ఇలాంటి చీరకట్టులో అచ్చమైన తెలుగుదనాన్ని చూపిస్తూ ఫ్యాన్స్ను సర్ప్రైజ్ చేస్తుంటారు. ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు ఆమె అందాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. వయసు పెరుగుతున్నా ఆమెలోని గ్లామర్, ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదని పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.





# రూ.552 కోట్లు వసూలు చేసిన దురంధర్

కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్వీ-ర్తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్లో రణ్వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.



# ఫీమేల్ సెంట్రిక్ రోల్లో భాగ్యశ్రీ

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్టబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



# బాలీవుడ్ వైపు కాంతారా..కాంత చూపు

కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది. హిందుస్థాన్ టైమ్స్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది.రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది.

ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# సమష్టి కృషితో భవానీ దీక్షా విరమణలు విజయవంతం

**భక్తుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తీకరణ**

**పటిష్ట ప్రణాళికల ఆధారిత ఎస్‌వోపీతో సత్ఫలితాలు**

**మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ:** సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, భాగస్వామ్యంతో భవానీ దీక్షల విరమణల ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతమైందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం భవానీ దీక్షల విరమణల కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవానీ భక్తులతో మాట్లాడి ఏర్పాట్లపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అన్నదానం, లడ్డూ ప్రసాదం కేంద్రాలతో పాటు క్యూలైన్లలోని భక్తులతో మాట్లాడారు. అనంతరం ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద కలెక్టర్ లక్ష్మీశ.. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనా నాయక్, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తదితరులతో కలిసి మాట్లాడారు. దాదాపు ఆరు లక్షల మంది భవానీ భక్తులు వస్తారని ముందే అంచనా వేసుకొని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశామని.. ఇప్పటి వరకు 5.27 లక్షల మంది వచ్చారని తెలిపారు. పటిష్ట ప్రణాళికతో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, విజయవాడ నగరపాలక సంస్థ, అగ్నిమాపక, ఇరిగేషన్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఆధునిక సాంకేతికత, డ్రోన్ అనలిటిక్స్ సహాయంతో, అనుసంధానంతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ) మంచి సేవలందించిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూశామని, హోల్డింగ్ ప్రాంతాలు, క్యూలైన్లు, పారిశుద్ధ్యం, పుణ్య స్నానాలు, కేశఖండన శాల వద్ద ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈసారి భక్తులు కోరినన్ని లడ్డూలు అందించినట్లు తెలిపారు. నాలుగువేల మంది పోలీసు సిబ్బందితో దాదాపు ఆరువేల మంది అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో సేవలందించారన్నారు. 21.25 లక్షల లడ్డూలు అందించామని, 2,13,645 మంది అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. పటిష్ట ప్రణాళికల ఎస్‌వోపీతో సత్ఫలితాలు వచ్చాయని.. అందుకే దసరా మహోత్సవాలను డాక్యుమెంటేషన్ చేశామని.. భవానీ దీక్షా విరమణలను కూడా దీనికి జతచేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు ఉత్సవాలకు ఈ పుస్తకం కరదీపికలా, ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. అందరి భాగస్వామ్యంతో భవానీ దీక్షా విరమణల కార్యక్రమం 100 శాతం విజయవంతమైందని ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ అన్నారు. ఆలయ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం బ్రహ్మాండంగా సాఫీగా జరిగిందన్నారు. అన్ని వర్గాల నుంచి సానుకూల ఫీడ్‌బ్యాకు లభించిందని తెలిపారు. నిర్మాణాత్మక సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఆలయ ఈవో వీకే శీనా నాయక్ మాట్లాడుతూ.. భవానీ భక్తులకు మంచినీటి బాటిళ్లతో పాటు బిస్కట్లు, పాలు అందించామని.. 15 లక్షలకు పైగా నీటి బాటిళ్లు అందించామని తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా భవానీ భక్తులకు ప్రత్యేకంగా ఉచిత దర్శన ఏర్పాట్లు కొనసాగుతాయని వీకే శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



# ఇంధన పొదుపుతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు

**మహోద్యమంగా ఇంధన పొదుపును ముందుకు తీసుకెళ్దాం**

**నికర శూన్య ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకుందాం**

**ప్రతిఒక్కరూ ప్రొడ్యూసర్‌గా మారాల్సిన అవసరముంది**

**సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా సమష్టిగా కృషిచేద్దాం**

**ఇంధన సంరక్షణలో వరుస అవార్డులతో రాష్ట్రానికి నూతనుత్తేజం**

**ఏపీ జెన్‌కో ఎండీ ఎస్.నాగలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ:** సమష్టి భాగస్వామ్యంతో ఇంధన పొదుపుతో స్వర్ణాంధ్ర 2047 దిశగా అడుగులు వేద్దామని.. మహోద్యమంగా ఇంధన పొదుపును ముందుకు తీసుకెళ్దామని ఏపీ జెన్‌కో ఎండీ ఎస్.నాగలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు–2025 (డిసెంబర్ 14–20)లో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వరకు జరిగిన ర్యాలీ, స్టేడియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఎండీ ఎస్.నాగలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్, ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, నెడ్‌క్యాప్ వీసీ, ఎండీ కమలాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఏపీ సీపీడీసీఎల్.. బీఈఈ సౌజన్యంతో స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, పవర్ యుటిలిటీ డైరెక్టర్లు తదితరులతో కలిసి జాతీయ ఇంధన పొదుపు పోస్టర్లను ఆవిష్కరించారు. అత్యంత విలువైన విద్యుత్ ఏ రూపంలోనూ వృథా కాకుండా ఎల్లప్పుడూ జాగ్రత్తగా వ్యవహరిస్తానని.. విద్యుత్ పొదుపు సందేశం అందరికీ చేరేలా పాటుపడతానంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జెన్‌కో ఎండీ నాగలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తులు, పారిశ్రామిక సంస్థలు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిఒక్క వ్యక్తి, సంస్థా ఇంధన పొదుపు దిశగా పయనించాలని.. భవనాలు కూడా హరిత ప్రమాణాలను పాటించాలని కోరారు. ఇప్పటికే 1,400 వరకు వాణిజ్య భవంతులు ఇంధన పొదుపు ప్రమాణాలను పాటిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ప్రొడ్యూమర్ (ప్రొడ్యూసర్ ప్లస్ కన్జ్యూమర్)గా ఎదగాలన్నారు. నికర శూన్య ఉద్గారాలు (నెట్ జీరో ఎమిషన్) అనేది స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక లక్ష్యమని.. దీని సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందని, ఇంధన పరిరక్షణ, సామర్థ్యంలో ఏపీ వరుసగా జాతీయస్థాయి అవార్డులు సొంతం చేసుకుంటోందని.. సమష్టి కృషే ఇందుకు నిదర్శనమని ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. ఇంధనాన్ని వృథా చేస్తే డబ్బును వృథా చేసినట్లేనని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరిగి సేవ్ ఎనర్జీ – సేవ్ మనీ నినాదాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ ఇంధన పొదుపును పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. విద్యుత్‌ను ఆదా చేసే గృహోపకరణాలను వినియోగించడం ద్వారా 25–30 శాతం విద్యుత్‌ను ఆదా చేయొచ్చన్నారు. మీరు వినియోగించుకోగా అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ప్రభుత్వం నుంచి తిరిగి డబ్బు పొందేందుకు వీలుకల్పించే పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ.. ఇంధన పొదుపును ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని.. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందిద్దామన్నారు. మనకు ఎంత అవసరమో అంతే విద్యుత్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ లేనిదే అడుగు కూడా ముందుకేయలేని పరిస్థితి అని.. నాణ్యమైన విద్యుత్‌ను సరసమైన ధరలకు అందించినప్పుడే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ దాదాపు 13 వేల మెగావాట్లు కాగా.. ఏటా ఇది ఏడు నుంచి 10 శాతం పెరుగుతోందని, ఈ నేపథ్యంలో విద్యుదుత్పత్తితో పాటు విద్యుత్ పొదుపును కూడా అలవరచుకోవాల్సిన అవసరముందన్నారు. ఒక యూనిట్‌ను ఆదా చేస్తే రెండు యూనిట్లను ఉత్పత్తి చేసినట్లేనని పేర్కొన్నారు. నెడ్‌క్యాప్ వీసీ, ఎండీ కమలాకర్ బాబు మాట్లాడుతూ విద్యుత్ పరిరక్షణలో ఏపీ నెం.1గా ఉంటోందని, మిషన్ మోడ్‌లో విద్యుత్ పొదుపు కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఇంధన పొదుపు చర్యలతోనే భావితరాలకు ఇంధన భద్రత సాధ్యమవుతుందన్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించడంతో పాటు ఇంధన వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ర్యాలీలు, సమావేశాలు తదితరాలతో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాజాత ప్రదర్శనలతో విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, పవర్ యుటిలిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి జోరు

**రూ.1.26 కోట్ల పనులకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శంకుస్థాపన**



**తడ:** మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు వేగం వచ్చింది. పూడి కుప్పం, కారూరు కొత్త కుప్పం గ్రామాలలో సెయింట్ గోబైన్, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా కంపెనీల సహకారంతో నిర్మించిన రూ.66 లక్షల వ్యయంతో అంగన్వాడీ భవనాలు, రూ.60 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ల పనులను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలోని మేనకూరు, మాంబట్టు, అత్తివరం, శ్రీ సిటీ సెజ్ పరిధిలోని పరిశ్రమలు తమ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో పరిసర గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మౌలిక వసతుల మెరుగుదలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ భవనాలు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన సెయింట్ గోబైన్, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా కంపెనీలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు.

# ప్రజల గడప వద్దే పాలన

**గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యే కార్యక్రమంతో ప్రజలతో విజయశ్రీ మమేకం**





**సూళ్లూరుపేట:** పట్టణంలో సోమవారం నిర్వహించిన 'గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సోనియా గాంధీ నగర్, వాకాటి నారాయణ రెడ్డి నగర్ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి స్థానికులతో మాట్లాడారు. త్రాగునీటి కొరత, రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య లోపాలు వంటి అంశాలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలకు ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆ ప్రాంతంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మానవీయతను చాటారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి రోజు భవాని దీక్షల సేవల్లో జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




**విజయవాడ:** ఈనెల 11 నుంచి 15 వరకు జరుగుతున్న భవాని దీక్షల విరమణ సేవలలో 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు (ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మేరిస్టెల్లా కళాశాల, విజయ ఇన్స్టాప్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ మరియు కేబీఎన్ కళాశాల) పాల్గొని భవాని దీక్షల విరమణకు విచ్చేసిన భక్తులకు దేవస్థానం వారు ఏర్పాటుచేసిన సదుపాయాలు (అన్నప్రసాదాలు, లడ్డు ప్రసాదాలు, తాగునీరు, మెడికల్, సానిటరీ, క్యూ లైన్లు, పాలు, చంటి పిల్లలకు ట్యాగ్) మొదలగు సదుపాయాలు మీద అభిప్రాయ సేకరణ నిర్వహించినట్లు జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు.

ఐదు రోజులు పాటు నిర్వహించిన అభిప్రాయ సేకరణ సర్వేలో సుమారు 10,232 మంది భక్తుల నుండి అభిప్రాయ సేకరణ సేకరించినట్లు వారందరూ దేవస్థానం వారు కల్పించిన సదుపాయాల మీద సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఒక్క క్యూ లైన్ లో నియంత్రణ మినహా మిగతా అన్ని సదుపాయాలు చాలా చక్కగా ఉన్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ చేయడం పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు ఇలాంటి సేవలు చేయడం తమకు లభించిన అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, ఈవో శీను నాయక్, ఏవో గంగాధరంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.'

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు అర్పించిన గవర్నర్ అబ్దుల్ నజీర్



**విజయవాడ:** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో పొట్టి శ్రీరాములు పోషించిన కీలక పాత్రను, ఆయన అత్యున్నత త్యాగాన్ని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ స్మరించుకుంటారని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము, గవర్నర్ జాయింట్ సెక్రటరీ పి. సూర్యప్రకాష్, లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెల్మెట్‌తోనే భద్రత

### నో హెల్మెట్.. నో పెట్రోల్ పై డీఎస్పీ చెంచుబాబు పిలుపు




**నాయుడుపేట:** ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నాయుడుపేట డివిజన్ డీఎస్పీ చెంచుబాబు స్పష్టం చేశారు. రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా ఉండాలనే లక్ష్యంతోనే హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారికి పెట్రోల్ అందించని నిబంధనను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న డీఎస్పీ, ప్రజలు ఈ చర్యను సానుకూలంగా తీసుకుని సహకరించాలని కోరారు. హెల్మెట్ వాడకం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నుంచి బజారు వీధుల వరకు హెల్మెట్ ధరించిన పోలీస్ సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించారు.

## తూర్పు వీధి గంగానమ్మ జాతర

### కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శించికున్న హెూం మంత్రి అనిత





**ఏలూరు, డిసెంబర్ 15( సమయం న్యూస్):** ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న తూర్పు వీధి గంగానమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. జాతరలో భాగంగా మేడలపై కొలువుదీరిన శ్రీ కొర్లపాటి అంకమ్మ, శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబులను దర్శించుకొని సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్‌లతో కలిసి అమ్మవారికి చీరను కానుకగా సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: అదనపు ఎస్పీ

**విజయనగరం డిసెంబర్15( సమయం న్యూస్) :** విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని ఎస్పీ ఎ.ఆర్.దామోదం ఆదేశాలతో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత డిసెంబర్ 15, సోమవారం నాడు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను అదనపు ఎస్పీ సౌమ్యలత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ కె. కుమారస్వామి, ఎస్ఐ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.


# డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ దేశానికే ఓ మోడల్ కావాలి

### ఎఫ్టీపీసీ స్టేట్ ఎక్సలెన్సీ అవార్డ్స్ వేడుకలో ఈగల్ ఐజీ రవికృష్ణ



**విజయవాడ:** డ్రగ్ ఫ్రీ స్టేట్ నినాదాన్ని ప్రధానంగా తీసుకొని స్టేట్ ఎక్సలెన్సీ అవార్డ్స్ కార్యక్రమాన్ని చేపట్టిన ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రొమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అభినందనలు. సినీ, టీవీ రంగాల వారు ఈ నినాదాన్ని అందివ్వడం ద్వారా ఈ సందేశం యువతకు స్పష్టంగా చేరుతుందని, తద్వారా ఎఫ్టీపీసీ ఇండియా సంస్థ సమాజానికి ఎంతో సేవ చేస్తోందని ఈగల్ టీం ఐజిపి రవి కృష్ణ, ఎస్పీ నగేశ్ బాబులు పేర్కొన్నారు. ఎఫ్టీపీసీ ఇండియా ఆర్గనైజేషన్ వారందరికీ ధన్యవాదాలు, సే నోటు డ్రగ్స్ వద్దు బ్రో అనే ఈ కార్యక్రమలో పాల్గొనటం నానాకు చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి కార్యక్రమం ఎఫ్టీపీసీ వాళ్ళు చేయటం చాలా సంతోషం. మనందరం కలిసి డ్రగ్స్ మీద పోరాడుతాం అని అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బాలీవుడ్ తారాగణం, గాయనీమణులు పాల్గొన్న ఈ వేడుకలో సినీ రంగంతో పాటు విద్య, వైద్య, సేవా రంగాలలో సేవలు అందించిన ప్రముఖులకు ఎఫ్టీపీసీ స్టేట్ ఎక్సలెన్సీ అవార్డ్స్ – 2025ను అందజేశారు. సంస్థ అధ్యక్షులు చైతన్య జంగా, ప్రధాన కార్యదర్శి వీస్ విజయ్ వర్మ పాకలపాటిల నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్, ప్రోటోకాల్ ఇంచార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం, పుట్టగుంట వీ సతీష్, కూచిపూడి నగేష్ బాబు, గొట్టిపాటి రామకృష్ణ తదితరులు విచ్చేసి పలు రంగాల ప్రముఖులకు అవార్డులు అందజేశారు. ఓ మంచి సందేశంతో విజయవాడ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని బాలీవుడ్ నటిమణులు, గాయనీమణులు పేర్కొన్నారు. ఇలాంటి మరిన్ని వేడుకలు మన రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించనున్నట్లు ఎఫ్టిపిసి ఇండియా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చైతన్య జంగా, వీస్ విజయ్ వర్మలు అన్నారు.

## రిజల్ట్‌తో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత ముఖ్యం



### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి డిసెంబర్15( సమయం న్యూస్) :** రాబోయే టెన్త్, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు రాబట్టాలని, ఇందుకోసం ఇప్పటి నుంచే విద్యార్థులను సమాయత్తం చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఫలితాలతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఏబీసీడబ్ల్యూఈవోలు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ కన్వీనర్లు, ప్రిన్సిపాళ్లతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ కార్యదర్శి మాధవీలతతో కలిసి మంత్రి సవిత జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే టెన్త్, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో జిల్లాల వారీగా ఆయా హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాల్లో తీసుకుంటున్న చర్యలు గురించి మంత్రి అడిగి తెలుసు కున్నారు. గత విద్య సంవత్సరంలో వచ్చిన ఉత్తీర్ణతా శాతాన్ని తెలుసుకుంటూ, వచ్చే పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణ సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

### విద్యార్థుల ఆరోగ్యం, భద్రత ఎంతో ముఖ్యం

ప్రస్తుతం రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు తాజా, వేడి ఆహారం మాత్రమే అందించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విశ్రాంత, తరగతి గదుల్లో దోమలు చొరబడకుండా ద్వారాలు, కిటికీల దగ్గర దోమ తెరలు వాడాలన్నారు. నిర్దేశించిన గడువు ప్రకారం విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ లు చేయించాలన్నారు. హాస్టళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వార్డెన్లు హాస్టల్లో భోజనాన్ని ముందుగా రుచి చూడాలని, తరవాత విద్యార్థులందరితో కలిసి భోజనం చేయాలని మంత్రి స్పష్టంచేశారు. బయట ఆహారం హాస్టళ్లలోనికి రానివ్వొద్దని, అదే సమయంలో విద్యార్థులను బయటకు పంపకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు పతాక ఆవిష్కరణ



**నర్సీపట్నం:** పట్టణంలో కృష్ణ బజార్ వద్ద ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు పతాక ఆవిష్కరణ జరిగింది. అఖిలభారత 18వ మహాసభలు పురస్కరించుకొని ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు మహాసభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ముఠా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పారావు సి ఐ టి యు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా పతాక ఆవిష్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి 4 న విశాఖపట్నంలో జరుగు బహిరంగ సభకు కార్మికులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 27 నుంచి రెండు వరకు శ్రామిక ఉత్సవాలు జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. నానాజీ, ఎం.రమణ, నాయుడు, తాతబాబు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### సీఐటీయూ డిమాండ్



**నర్సీపట్నం:** విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, వారి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. సోమవారం మీటర్ రీడర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు మూడు వేల మంది మీటర్ రీడర్లు పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లగా మీటర్ రీడర్లుగా పని చేస్తున్న వీరికి పీస్ రేటు అమల్లో ఉందన్నారు. కనీస వేతనాలు అమలు చేయక, చాలీచాలని వేతనాలతోనే కుటుంబాన్ని పోషించుకోవలసిన దారుణమైన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. మీటర్ రీడర్స్ తమ కుటుంబ పోషణకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వినియోగం వలన భవిష్యత్తులో మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత ప్రశ్నార్ధకమేనని అన్నారు. ఇప్పటికైనా మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించే దిశలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూరిశెట్టి అప్పలకొండ, డివిజన్ ప్రెసిడెంట్ కరణం సంతోష్, చింతకాయల వెంకట రమణ, వంటాకుల శ్రీరామ్మూర్తి, బొడ్డేటి వెంకట సూరి అప్పావు, ఎ.వెంకట రమణ, ఇంజరపు దార రాజు తదితరులు పాల్గొన్నారు.